
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

20
కరీంనగర్
బుధవారం ○ 2-8-2017

జగిత్యాల నుంచి షిర్డీ వరకు
ప్రత్యేక రైలు...
రైల్వే మంత్రికి విన్నవించిన నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత


8లో







'స్మార్ట్‌సిటీ'కి తొలి అడుగు








- 'ఎస్‌పీవీ'కి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్
- కరీంనగర్ ఇక 'స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ లిమిటెడ్'
- ఏడుగురు సభ్యులతో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల నియామకం
- ఎండీగా కార్పొరేషన్ కమిషనర్ శశాంక
- అడ్వయిజింగ్ కమిటీలో కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మేయర్లకు స్థానం
- జీవో 201 విడుదలతో నూతనోత్తేజం

6లో

స్మార్ట్ సిటీకి తొలి అడుగుపడింది. కేంద్రం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ నిర్వహణకు ప్రత్యేక సంస్థ(ఎస్‌పీవీ)ని ఏర్పాటు చేస్తూ సోమవారం జీవో విడుదల చేసింది. ఈ జీవో ప్రకారం కరీంనగర్ స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ లిమిటెడ్‌గా మారిపోనుంది. ఇందుకు ఏడుగురు సభ్యులతో కూడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్లను ప్రభుత్వం నియమించింది. వరంగల్ మాదిరిగా ఏళ్ల తరబడి ఎస్‌పీవి కోసం నిరీక్షించవద్దని భావించిన అధికారులు, ప్రజాప్రతినిధులు కరీంనగర్‌ను స్మార్ట్‌సిటీగా ప్రకటించకముందే కేంద్ర ప్రభుత్వానికి ఎస్‌పీవీ కోసం లేఖ రాశారు. ఆ తర్వాత 2017 జూన్ 23న స్మార్ట్‌సిటీగా ఎంపికైన తర్వాత మరోసారి లేఖరాసి వెంటపడి, కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడంతో అయిదు వారాలకే తొలి అడుగు పడింది.. -కరీంనగర్ టౌన్

బాధితుల పక్షాన
న్యాయ పోరాటం



- బాధితులపై కేసులు ఎత్తివేసి, పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- ఎస్సీ కమిషన్ నివేదికతో కేంద్రానికి ఫిర్యాదు చేస్తాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె లక్ష్మణ్

-కరీంనగర్ అర్బన్ 6లో

సంచార జాతుల అభివృద్ధికి ప్రాధాన్యం...
రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్

-హుజూరాబాద్ 20లో

దేశవ్యాప్తంగా ఒకే విధానం
- రూ.1900 కోట్లతో సహకార సంఘాల కంప్యూటరీకరణ
- కేడీసీసీబీ సేవలు భేష్
- నాబార్డు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమలోర్‌పావనాథన్

9లో

కేసీఆర్, కేటీఆర్ బినామీలే
ఇసుకమాఫియాను నడిపిస్తున్నారు
-కరీంనగర్ క్రైం



- గోల్డ్‌సాండ్ సంస్థ ఇసుకను సింగపూర్, మలేషియాలకు తరలిస్తున్నది
- లారీలు, ఇసుమాఫియా ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి
- ఇసుక మాఫియాపై హత్య, అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- విరసం నేత వరవరరావు

6లో

స్వల్పంగా మారనున్న

ఖేలో ఇండియా పథకం

- షెడ్యూల్ ప్రకటించని కేంద్ర ప్రభుత్వం
- రెండు నెలల్లో క్రీడా పాఠశాల పూర్తి
- ఆంధ్రజ్యోతితో డీవైఎస్ఓ జి అశోక్‌కుమార్



ఇంటర్వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: కేంద్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలే సత్ సంకల్పంతో ప్రారంభించిన ఖేల్ ఇండియా క్రీడల్లో స్వల్ప మార్పులు జరుగనున్నాయని డీవైఎస్ఓ జి అశోక్ కుమార్ అన్నారు. ఈ క్రీడలకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వం ఇంత వరకు ప్రకటించలేదు. నూతన క్రీడా పాఠశాల భవనం రెండు నెల ల్లో పూర్తి కానుందంటూ ఆయన ఆంధ్రజ్యోతికిచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ఆంధ్రజ్యోతి: ఖేల్ ఇండియా క్రీడల షెడ్యూల్ వచ్చిందా?

అశోక్‌కుమార్: ఖేల్ ఇండియా క్రీడలు ఈ సంవత్సరం ఇంత వరకు రాలేదు. ఈ క్రీడలు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినవి. కేంద్ర ప్రభుత్వమే షెడ్యూల్‌ను ప్రకటించాలి. ఈ నెల చివరి వారంలో క్రీడా షెడ్యూల్‌ను ప్రకటించవచ్చు. ఈ స్కీంలో ఈ సంవత్సరం కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది.

ఆంధ్రజ్యోతి: క్రీడా పాఠశాల నిర్మాణం ఎప్పుడు పూర్తి అవుతుంది?

అశోక్‌కుమార్: ప్రాంతీయ క్రీడా పాఠశాల నూతన భవనం పనులు చురుకుగా సాగుతున్నాయి. ఇండోర్ హల్, స్విమ్మింగ్ పూల్ పూర్తయ్యాయి. అకాడమిక్ భవనం పనులు ప్రారంభం అయ్యాయి. రెజ్లింగ్, బాక్సింగ్, హాస్టల్ పనులు జరుగుతున్నాయి. అంతర్గత రహదారులు పూర్తయ్యాయి. మొత్తం మీద వచ్చే రెండు నెలల్లో క్రీడా పాఠశాలను అప్పగిస్తామని ఇంజనీర్లు తెలుపుతున్నారు.

ఆంధ్రజ్యోతి: అంబేద్కర్ స్టేడియంలోని యోగా, రెజ్లింగ్ హాల్ పనులు ఆగిపోయాయి కదా?

అశోక్‌కుమార్: స్టేడియంలోని రెజ్లింగ్, యోగా హాల్‌నిర్మాణం ఆగిపోయింది. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. పాత కాంట్రాక్టర్‌ను తొలగించి నూతన కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. 10 రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. వీలైనంత త్వరగా పనులు ముగించి హల్‌ను క్రీడా శాఖ అప్పగించాలని తెలిపారు. హాల్ పూర్తయితే యోగా, రెజ్లింగ్, జూడో తదితర క్రీడల్లో శిక్షణనందించవచ్చు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో మిని స్టేడియాల పరిస్థితి ఏమిటి?

అశోక్‌కుమార్: గతంలో ఉమ్మడి జిల్లాలో నిర్మించ తలపెట్టిన అన్ని మిని స్టేడియాలు దాదాపు పూర్తయ్యాయి. కరీంనగర్ జిల్లాలో కొత్తగా చొప్పదడిలో మానకొండూర్ మండలం ఎల్ఎండీ కాలనీల్లో కొత్తగా మిని స్టేడియాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. సాట్స్ ఎండీ నుంచి అనుమతి రాగానే ఈ స్టేడియాల నిర్మాణం ప్రారంభిస్తాం. ప్రత్యేకించి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో అభివృద్ధి పనులను చేపడుతున్నాం. క్రీడా పాఠశాల విద్యార్థులు ఉంటున్న అకామిడేషన్‌ను కూడా అభివృద్ధి చేయనున్నాం.



పరిగెడితే... పతకాలే...

కరీంనగర్ స్పోర్ట్స్: అథ్లెటిక్స్‌లో ఈ విద్యార్థుల ప్రతిభకు తిరుగులేదు. కృషి.. పట్టుదలతో ఎంచు కున్న క్రీడలలో రాణిస్తున్నారు. అథ్లెటిక్స్‌లో సత్తాచాటాలన్న వారి మక్కువను ఏ ఆటంకాలు అడ్డుకోలేదు. ప్రతికూల పరిస్థితులలో, ఉన్న వసతులను సద్వినియోగం చేసుకొని... జిల్లా క్రీడాశాఖ అథ్లెటిక్స్ కోచ్ నాగరాజు శిక్షణలో ప్రత్యేక మెళకువలను సాధించి రాష్ట్ర జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటూ ప్రతిభ చాటుతూ పలువురి ప్రశంసలందుకుంటున్నారు జిల్లా కేంద్రానికి చెందిన ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు అథ్లెటిక్స్‌పై మక్కువ పెంచుకొని స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో శిక్షణ పొందుతున్నారు. వీరిలోని ప్రతిభను గుర్తించిన క్రీడా శాఖ అథ్లెటిక్స్ కోచ్ నాగరాజు వీరికి ప్ర త్యేక శిక్షణను అందిస్తున్నారు. ఫలితంగా ఈ వి ద్యార్థులు వేగం, చురుకుదనం, సమతాస్థితి, కండరబలం, కదలికల సమన్వయంతో కూడుకొన్న నైపుణ్యవంతమైన శక్తి ప్రదర్శనలు చేస్తున్నారు. అథ్లెటిక్స్‌లోని 100 మీటర్లు, 800 మీటర్లు, లాంగ్‌రన్స్, హర్డిల్స్, హైజంప్, లాంగ్‌జంప్ లాంటి అంశాలలో ప్రత్యేకతను చాటుతూ మెరికలాంటి క్రీడాకారులుగా ఎదుగుతున్నారు. క్రీడా పాఠశాలకు చెందిన ఎస్ అయ్యప్ప, వై తమ్ములునాయుడు, ఎల్ నాయుడు, బి సంగీత, ఎన్ మధు, ఈ శ్రీనివాస్, ఎన్ కాత్యాయినిలు ప్రతిభతో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పతకాలు సాధిస్తూ పలువురి మన్ననలను, ప్రశంసలను అందుకుంటున్నారు. అంతర్జాతీయ పోటీలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.



జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాను...

బి సంగీత, జాతీయ స్థాయి క్రీడాకారిణి

ఇంతవరకు ఐదు జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని ప్రతిభ చాటాను.గత సంవత్సరం రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో ఒక బంగారు, రెండు క్యాంస్య పతకాలను సాధించా ను. అథ్లెటిక్స్‌లోని వివిధ మెళకువలు, పద్ధతులలో శిక్షణ పొందుతున్నా ను. ప్రతి రోజు ఉదయం,సాయంత్రం శిక్షణలో పాల్గొంటున్నాను. ముందు మరింత ప్రతి భ చాటేందుకు శిక్షణ పొందుతున్నాను.



రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అథ్లెట్‌గా అవార్డు అందుకున్నాను...

ఎస్ అయ్యప్ప, జాతీయ క్రీడాకారుడు

అంబేద్కర్ స్టేడియంలో నిత్య శిక్షణలో పాల్గొంటున్నాను. అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాను. దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రెండు బంగారు పతకాలను, రెండు కాంస్య పతకాలను సాధించాను. గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో జరిగిన ఖేలో ఇండియా పోటీలో ఉత్తమ అథ్లెట్‌గా అవార్డు అందుకున్నాను.



అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి..

- ఎన్ మధు, జాతీయ క్రీడాకారిణి

రెండు సంవత్సరాలుగా అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్నాను. 5 రాష్ట్ర స్థాయి, రెండు సబ్‌జూనియర్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని బంగారు, కాంస్య పతకాలు సాధించాను. ప్రతి రోజు శిక్షణలో పాల్గొంటున్నాను. మున్ముందు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాలన్నదే నా లక్ష్యంగా ముందుకు సాగుతున్నాను.



జాతీయ క్రీడాకారులను ప్రభుత్వం ఆదరించాలి..

ఈ శ్రీనివాస్, జాతీయ క్రీడాకారుడు

సబ్ జూనియర్స్, అండర్ 14 రాష్ట్ర, జాతీయ స్థాయి పాఠశాలల క్రీడల్లో పాల్గొన్నాను. దేశంలోని రాంచీ, కేరళ, గుజరాత్ రాష్ట్రాలలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలను సాధించాను. రాష్ట్ర స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్‌లో అనేక పతకాలను సాధించి జిల్లా పేరును నిలిపాను. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటే క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదరించాలి.



అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర క్రీడా పతకాన్ని ఎగుర వేస్తా..

వై తమ్ములునాయుడు, జాతీయ క్రీడాకారుడు

5 సంవత్సరాలుగా అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్నాను. నా తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ శిక్షణతో జాతీయ క్రీడాకారుడిగా ఎదిగాను. దాదాపు నాలుగు జాతీయ స్థాయి, 5 రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పలు పతకాలు సాధించాను. అంతర్జాతీయ వేదికపై రాష్ట్ర క్రీడా పతకాన్ని ఎగుర వేసే లక్ష్యంగా ప్రతి రోజూ అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్నాను.

ఇల్లందకుంట ఆలయ సమాచారం



ఇల్లందకుంట: శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు

4:30 గంటలకు సుప్రభాతం

5 గంటలకు పూజ కార్యక్రమాలు

6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన

7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శనం.

మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం.

- 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం

సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి లఘు దర్శనం

రాత్రి 10 గంటలకు ద్వార బంధనం

ఉన్నత పాఠశాలలకు నేరుగా క్రీడా నిధులు అందించాలి


- ఎ హన్మంతు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సభ్యులు



ఉద్యోగి వాయిస్

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు క్రీడా నిధులను నేరుగా ప్రభుత్వం అందించాలి. ప్రతి సంవత్సరం ఈ నిధులను గ్రంథాలయం, సైన్స్‌లాబ్ నిధులతో కలుపడం వల్ల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు క్రీడలకు సరిపడే అందించడం లేదు. దీంతో నిధులు లేక పాఠశాలల్లో సరైన క్రీడా పరికరాలను కొనుగోలు చేయలేకపోతున్నారు. ఫలితంగా విద్యార్థులు క్రీడా శిక్షణకు దూరం అవుతున్నారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులను అప్‌గ్రేడ్ చేయాలి. ఇందుకు అవసరమైన జీఓను ప్రభుత్వం విడుదల చేసినప్పటికి ఫలితం లేకుండా పోయింది. గతంలో నిర్వహించినట్లు నెల నెల ప్రమోషన్లను ప్రవేశ పెట్టాలి. జిల్లాలోని వందకు పైగా ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులన్నింటిలో పీఈటీలను వెంటనే నియమించాలి. మైదానాలు లేని అన్ని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దుచేయాలి. ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండేలాచర్యలు తీసుకోవాలి. అప్పుడే విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోను మంచి శిక్షణను అందించవచ్చు. పాఠశాలల క్రీడా సమాఖ్య జిల్లా స్థాయి క్రీడల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలి.


మా యువనాయకుడు
శ్రీ నేతికుంట హరీష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
నాని హరీష్
అశోక్ ప్రణయ్
TRS YOUTH WING


Many More Happy Returns of the Day
to Our beloved Young & Dynamic Leader
NETHIKUNTA HARISH GARU
Royal Kings Dhaba
Near Chalimeda Hospital, Bommakal, Karimnagar. Cell : 9553456633


Happy Birthday
మా యువనాయకుడు
శ్రీ నేతికుంట హరీష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
లవ్ కుమార్ సందీప్
TRS YOUTH WING


మా యువనాయకుడు
శ్రీ నేతికుంట హరీష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
SAI RAO BEJJANKI


Happy Birthday
మా యువనాయకుడు
శ్రీ నేతికుంట హరీష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
SHIVA SATHISH
MANI MOBILES


Happy Birthday
మా యువనాయకుడు
శ్రీ నేతికుంట హరీష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శీలం రత్నాకర్
గుడూరి శ్రీనివాస్
MARUTHINAGAR - 20th DIVISION

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

శాతవాహన యూనివర్సిటీ: శాతవాహన యూనివర్సిటీ వెలువరించిన పీజీ ఫలితాల్లో ప్రతిభ చూపించిన స్థానిక శ్రీ చైతన్య పీజీ కళాశాల విద్యార్థులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఎం రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సదశివ వర్మ మంగళవారం వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అత్యధిక మార్కులు సాధించిన ఆతాసిద్దిఖ్, బి అనూష, ఖిజ్రానుజ్మాని, ఎస్ నవీన్, సమ్రీన్ సుల్తాన, అమ్మీన్ సుల్తాన, నౌషిన్ తదితరులకు ఈ సందర్భంగా జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ కపుల్స్‌కు అంతర్జాతీయ పురస్కారం

కరీంనగర్ కల్చరల్: వాసవీ క్లబ్ కపుల్స్ చేసిన విశిష్ట సేవలకు గాను అంతర్జాతీయ పురస్కారం లభించింది. బెంగుళూరులోని ఆర్‌జె రాయల్ కన్వెర్షన్ హాల్‌లో మంగళవారం జరిగిన మిడ్‌కాన్ 2017 అంతర్జాతీయ సదస్సులో క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జంధ్యం మధుకర్ స్టార్ ప్రెసిడెంట్ 2017 పురస్కారాన్ని వాసవీ క్లబ్ ఇంటర్ నేషనల్ అధ్యక్షుడు వి ఆదికేశవన్ ద్వారా అందుకున్నారు. స్టార్ క్లబ్‌గా, సౌభాగ్యం స్టార్‌గా గుర్తింపునిచ్చి ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు.



పురస్కారం అందుకుంటున్న మధుకర్

13న ఆర్‌బీవీఆర్ఆర్ సర్వసభ్య సమావేశం

● సంఘం జిల్లా అధ్యక్షుడు వుచ్చిడి మోహన్‌రెడ్డి

కరీంనగర్ టౌన్: రాజబహద్దూర్ వెంకటరాంరెడ్డి విజ్ఞాన పరిషత్ (రెడ్డి సంక్షేమ సంంఘం) సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 13న కొత్తపల్లి మండలం సీతారాంపూర్‌లోని ఆర్‌బీవీఆర్ఆర్ కల్యాణ మండపం (రెడ్డి కల్యాణమండపం)లో ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వుచ్చిడి మోహన్‌రెడ్డి తెలిపారు. ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో మంగళవారం ఆర్‌బీవీఆర్ఆర్ వ్యవస్థాపకసభ్యులు డాక్టర్ వి.భూంరెడ్డి, ప్రధాన కార్యదర్శి పెండ్యాల కేశవరెడ్డితో కలిసి మాట్లాడారు. 13న ఉదయం 10 గంటలకు సభ్యులంతా హాజరుకావాలని కోరారు. కార్యవర్గం ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆర్‌బీవీఆర్ఆర్ ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ తుమ్మల రమేశ్‌రెడ్డి, గసికంటి జనార్ధన్‌రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడు వూట్కూరి రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

8న తెలంగాణ జాగృతి మెగా జాబ్ మేళా

టవర్‌సర్కిల్: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 8న నగరంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జాగృతి జిల్లా కన్వీనర్ జాడి శ్రీనివాస్, స్కిల్ సెంటర్ కో ఆర్డినేటర్ దొంతినేని లికేశ్‌రావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జాబ్‌మేళా ఉంటుందని, పదో తరగతి పాసైన వారు, ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులు పాల్గొనాలని కోరారు. లాజిస్టిక్స్, రిటైల్, ఎలక్ట్రానిక్స్, బ్యూటిషియన్, హోటల్ మేనేజ్‌మెంట్, బీపీఓ, ఫార్మసీ వంటి 35 కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొంటాయని తెలిపారు. అభ్యర్థులు విద్యార్హతల, ఇతర సర్టిఫికెట్ల ప్రతులను వెంట తీసుకొని రావాలని కోరారు. వివరాలకు 0878 - 6515666 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

రేపు కరీంనగర్ ట్రాన్స్‌కో సర్కిల్ బాస్కెట్‌బాల్, కబడ్డీ జట్ల ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్: కరీంనగర్ ట్రాన్స్‌కో సర్కిల్ బాస్కెట్‌బాల్, కబడ్డీ జట్ల ఎంపిక పోటీలను గురువారం నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని ఏపీఎస్ఈబీ క్లబ్ ఆవరణలో సాయంత్రం 4.30 గంటలకు ఈ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నామని స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి బి ఈశ్వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ చాటిన క్రీడాకారులను 16, 17, 18 తేదీల్లో హైదరాబాద్‌లోజరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నామని తెలిపారు.

పద్మశాలి హాస్టల్ వసతికి దరఖాస్తుల ఆహ్వానం

సుభాష్‌నగర్: జిల్లా కేంద్రంలోగల పద్మశాలి హాస్టల్‌లో ఉండేందుకు పద్మశాలి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పద్మశాలి సంక్షేమ ట్రస్టు అధ్యక్షుడు దూడం లక్ష్మిరాజం తెలిపారు. మంగళవారం ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. ఆర్టీసీ వర్క్‌షాప్ సమీపంలోగల పద్మశాలి హాస్టల్‌లో ఇంటర్మీడియట్ నుంచి పీజీ విద్యనభ్యసించే విద్యార్థులకు ఉచిత వసతితోపాటు గ్రంథాలయం, ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వంద మంది విద్యార్థులు ఉండేందుకు సదుపాయాలు కలవని పేర్కొన్నారు. సమావేశంలో ట్రస్టు ప్రధానకార్యదర్శి స్వర్గం మల్లేశం, అలుస భద్రయ్య, వేముల విష్ణుమూర్తి, మెతుకు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు ఆదర్శవంతంగా నిలవాలి

టవర్‌సర్కిల్: ఆటో డ్రైవర్లు సమాజంలో ఆదర్శవంతంగా నిలిచి నీతి, నిజాయితీతో మసులుకుంటూ మంచి పేరు తెచ్చుకోవాలని డిప్యూటీ మేయర్ గుగిళ్లపు రమేశ్ అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా ఆటో కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ చౌక్‌లో ఆటో డ్రైవర్ల దినోత్సవ సంబరాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, ట్రాఫిక్ సీఐ సదానందం మాట్లాడారు. అనంతరం ఆటోలో ప్రయాణికులు మర్చిపోయిన డబ్బులు, సొమ్ములు తిరిగి ఇచ్చిన ఆటో డ్రైవర్లు పురుషోత్తమచారి, ఎండీ నయీం, ఎ శ్రీకాంత్, ఎలిగేటి సత్యం, జాల శ్రావణ్ కుమార్, ఈరవేని కుమార్, చంటి బాబు, వేముల శ్రీనివాస్, తంగల్లపెల్లి శంకర్, బండారి సంపత్, ఎండీ ఇమాముద్దీన్‌ను అతిథుల చేతులమీదుగా జ్ఞాపికలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు చల్ల హరిశంకర్, ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, అడ్వైజర్ లుక్క రాజేశం, ప్రధాన కార్యదర్శి బండారి సంపత్ పటేల్, ఉపాధ్యక్షులు గుర్మిత్‌సింగ్, బుదారపు గోపాల్, దోబిళ సత్యం, మద్దుల రాంగోపాల్ రెడ్డి, ఎండీ హుస్సేన్, కోశాధికారి మద్దె రాజేందర్, హనుమాండ్ల రాజమల్లు, గొంటి నర్సయ్య, కొడిముంజ తిరుపతి, దండు అంజయ్య, నారెళ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

● **బస్టాండ్ చౌరస్తాలో..**

తెలంగాణ బంజార ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తాలో నిర్వహించారు. యూనియన్ జెండాను సీఐ సదానందం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ, టీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర ఇంచార్జి ఎల్ రూప్‌సింగ్ మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు తిరుపతి నాయక్, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు బి సోమనాయక్, ప్రధాన కార్యదర్శి ఎన్ నర్సింహనాయక్, ఉపాధ్యక్షులు మాన్‌సింగ్ నాయక్, శంకర్‌నాయక్, రమేశ్ నాయక్, గణేశ్ నాయక్, మోహన్, నందనాయక్, వెంకటి నాయక్, బి రాజు నాయక్, ఎన్ రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ చౌక్‌లో కేక్ కట్ చేస్తున్న డిప్యూటీ మేయర్ రమేష్, ఆటో డ్రైవర్లు

పారమితలో నవీన క్రీడా గృహం ప్రారంభోత్సవం



క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న పారమిత ప్రసాదరావు

కరీంనగర్ స్పోర్ట్స్: పొన్నం కాంప్లెక్స్ పారమిత పాఠశాలలో క్రీడా గృహ ప్రారంభోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాదరావు జాతీయ క్రీడాకారులతో క్రీడా జ్యోతితో పరిగెత్తి క్రీడా జ్యోతిని వెలిగించి 2017-18 సంవత్సర క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, షటిల్, చెస్, క్యారం క్రీడలను నిర్వహించనున్నారు. కార్యక్రమంలో చైర్మన్ ప్రసాద్‌రావు, డైరెక్టర్ ప్రసూన, అనూకర్‌రావు, వినోద్‌రావు, ప్రిన్సిపాల్స్ ఎం శ్రీకర్, వైస్ ప్రిన్సిపాల్స్ ఎంపీ తివారి, కో ఆర్డినేటర్స్ అరుణ, హేమ, శ్రీలత, అకాడమిక్ కో ఆర్డినేటర్ స్వాతి, స్వప్న, పీఈటీలు గోలి సుధాకర్, తిరుపతి, రాజశేఖర్, శ్రీనివాస్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసే తీరుగా పాలన లేదు

● టీపీసీసీ అధికార ప్రతినిధి ప్యాట రమేష్

సుభాష్‌నగర్: రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు సేవ చేసే విధంగా పాలన లేదని టీపీసీసీ అధికార ప్రతినిధి ప్యాట రమేశ్ అన్నారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. ప్రజలను ఇబ్బందులు పెట్టిన నయీం, మోహన్‌రెడ్డిలకు మద్దతు ఇస్తున్నారని, డ్రగ్ కేసులో పబ్ నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం సినిమా వారినే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నేరెళ్ల ఘటనపై ఇంత వరకు ప్రభుత్వం ఒక్క ప్రకటన కూడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలోని కొంతమంది ఎంపీ, ఎమ్మెల్యేలు కేసీఆర్ ముందు జీహుజూర్ అనడమే కాకుండా ప్రజలు అనాలనే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు అన్యాయం జరిగితే పోలీస్ స్టేషన్‌కు వెళ్లే పరిస్థితి లేదన్నారు. మంత్రి కేటీఆర్ మాటల గారడీ చేస్తున్నారని, ప్రతిపక్షాలను ఇష్టానుసారంగా తులనాడడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు చేర్ల పద్మ, సతీష్, ముద్దసాని క్రాంతి పాల్గొన్నారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధి సదస్సుకు హైదరాబాద్‌కు తరలిన సీపీఐ నేతలు

టవర్‌సర్కిల్: సీపీఐ రాష్ట్ర సమితి హైదరాబాద్‌లోని నాంపెల్లిలో గల ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బుధవారం నిర్వహించే రాష్ట్ర సమగ్రాభివృద్ధి - సామాజిక న్యాయం కోసం జరుగుతున్న సదస్సుకు కరీంనగర్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాల్వ నర్సయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం ఆవిర్భవించి మూడున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ ఏ ఒక్క సామాజిక వర్గానికి కూడా న్యాయం జరగలేదన్నారు. హైదరాబాద్‌కు తరలిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మి, పైడిపల్లి రాజు, ఎలగందుల రాజయ్య, న్యాలపట్ల రాజు, టేకుమల్ల సమ్మయ్య, దుడ్డెల లక్ష్మినారాయణ, పైడిపల్లి మల్లేశం, కౌన్సిల్ సభ్యులు కె బుచ్చన్న యాదవ్, ముద్రకోల రాజయ్య, సర్పంచ్‌లు కొయ్యడ సృజన్‌కుమార్, చెప్యాల వేణు, పెద్దపల్లి సరోజ రవీందర్, ఎంపీటీసీ పర్కా కొండయ్య, నాగెల్లి లక్ష్మారెడ్డి, బుర్ర శ్రీనివాస్, బి రాజు, కొంరయ్య, రజనికాంత్, ప్రవీణ్, బూడిద సదాశివ, తదితరులు పాల్గొన్నారు.



సదస్సుకు తరలి వెళ్తున్న సీపీఐ నేతలు

కరాటేలో ఎస్ఆర్‌డీజీ విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులతో అతిథులు

కరీంనగర్ స్పోర్ట్స్: హైదరాబాద్ ఘట్‌కేసర్ స్పోర్ట్స్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మూడో జాతీయస్థాయి కరాటే, కుంగ్‌ఫూ పోటీల్లో జిల్లాకు చెందిన ఇంటర్నేషనల్ గొజిరాయ్ కరాటేలో శిక్షణ పొందుతున్న స్థానిక ఎస్ఆర్‌డీజీ స్కూల్ విద్యార్థులు 10 మంది పతకాలు సాధించినట్లు గొజిరాయ్ కరాటే చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ అన్వర్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. కటాస్, స్పారింగ్ విభాగంలో అండర్-14 ఆల్ కలర్ బెల్ట్స్, స్పారింగ్ విభాగంలో అలీబిన్ సుల్తాన్ జాబ్రి గ్రాండ్ చాంపియన్‌షిప్ సాధించగా, హాసిని, లక్ష్మి, సౌమ్య, నాగసాయి, అహ్మద్, సాయిరాం, అర్మాన్‌ఖాన్, ఫర్హాన్‌ఖాన్, అనిల్ బంగారు, రజత పతకాలు సాధించినట్లు తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

కరీంనగర్ క్రైం: కరీంనగర్‌లోని విద్యానగర్‌లో నివాసం ఉంటున్న వివాహిత మౌటం సుమలత(25) మంగళవారం సాయంత్రం ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకుందని కరీంనగర్ రెండో ఠాణా సీఐ మహేశ్‌గౌడ్ తెలిపారు. హసన్‌పర్తికి చెందిన సుమలత, తన భర్త శ్రీకాంత్ కరీంనగర్‌లో నివాసం ఉంటున్నారు. శ్రీకాంత్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో తనిఖీలు

కరీంనగర్ క్రైం: కరీంనగర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో పోలీసులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఒక ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో కల్తీ ఆయిల్‌తో, రెండు రోజుల కిందట తయారు చేసిన మంచూరియాను గుర్తించారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ యజమాని వాల్మీకి నగర్‌కు చెందిన ఎండీ సోహెబ్, మంచిర్యాల చౌరస్తాకు చెందిన చెఫ్ మంగల్‌జటాబ్‌లపై కేసు నమోదు చేసినట్లు కరీంనగర్ ఒకటో ఠాణా పోలీసులు తెలిపారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

హుజూరాబాద్	94404 88640	జమ్మికుంట రూరల్	96768 63889
హుజూరాబాద్ టౌన్	99124 51900	ఇల్లందకుంట	98499 59080
హుజూరాబాద్ రూరల్	85006 02560	శంకరపట్నం	98665 69102
సైదాపూర్	98663 87053	వీణవంక	99487 92768
జమ్మికుంట	99854 78689		

అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు

హుజూరాబాద్ రూరల్: మండలంలోని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. సుమన్‌కుమార్ ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణ దినోత్సవంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి మాట్లాడుతూ ఆగస్టు 10వ తేదీన నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని 1-19 సంవత్సరాల వయస్సు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు. ఆగస్టు 17వ తేదీ నుంచి ప్రారంభించబడే మీజిల్స్-రూబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో శంకర్‌రెడ్డి, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, సంజీవరెడ్డి, పీహెచ్‌ఎన్ సమాధానం, మణెమ్మ, నీరజ, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

'రాష్ట్రంలో విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం'

హుజూరాబాద్ టౌన్: రాష్ట్రంలో విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం కొనసాగుతుందని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పస్క నర్సయ్య అన్నారు. మంగళవారం హుజూరాబాద్‌లో పీడీఎస్‌యూ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సయ్య మాట్లాడుతూ ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. కార్పొరేట్ కళాశాలలు ర్యాంకుల వేటలో విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు పీడీఎస్‌యూలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్, సత్యం, కిషన్, తిరుపతి, అభిలాష్, నరేష్, వంశీ, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

వస్తు సేవల పన్ను కరపత్రాల పంపిణీ

హుజూరాబాద్: హుజూరాబాద్ రెవెన్యూ డివిజన్‌లో వ్యాపారులకు వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ వి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో వస్తుసేవల పన్నులకు సంబంధించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీఎస్టీ అధికారి ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ జీఎస్టీ చట్టానికి సంబంధించి అవగాహన కల్పిస్తామని అన్నారు. రూ.500పైబడిన వస్తువులు కొనుగోలు చేస్తే జీఎస్టీ వర్తిస్తుందన్నారు. వస్తువులు కొనుగోలు చేసిన వారు రశీదు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు హరిప్రసాద్, శ్రీధర్, శశిధర్, కృష్ణమూర్తి, ఆడిటర్స్ చక్రధర్, రాజేశ్, నర్సింహరావు, సుధాకర్, డీసీటీవో సదాశివరెడ్డి, మురళీ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

రుణాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

హుజూరాబాద్ టౌన్: హుజూరాబాద్ నగరపంచాయతీ పరిధిలో గల ఎస్సీ నిరుపేద నిరుద్యోగులకు ఎస్సీ కార్పొరేషన్ నుంచి సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని నగరపంచాయతీ కమిషనర్ వెల్దండి సమ్మయ్య తెలిపారు. మొత్తం 29యూనిట్లకుగాను ఆంధ్రాబ్యాంక్ 6యూనిట్లకు రూ. 13లక్షలు, ఎస్‌బీహెచ్ (ఎస్‌బీఐ) 6యూనిట్లకు రూ. 6లక్షలు, హెచ్‌డీఎఫ్‌సీ 4యూనిట్లకు రూ. 5లక్షలు, కేడీసీసీ బ్యాంక్ 8యూనిట్లకు రూ. 16లక్షలు, ఎస్‌బీఐ 5యూనిట్లకు రూ. 12లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. 21 నుంచి 50సంవత్సరాల లోపు వయస్సు ఉండి రూ.2లక్షల లోపు ఆదాయం కలిగి ఉండాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రం మీసేవ ద్వారా పొంది ఉండాలన్నారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు కలిగినవారు మాత్రమే ఈ పథకాలకు అర్హులన్నారు. యూనిట్ విలువ రూ. లక్షకు 80శాతం, లక్ష నుంచి రెండు లక్షలకు 70శాతం, రెండు లక్షల నుంచి ఏడు లక్షలకు 60శాతం సబ్సిడీ మంజూరు ఉంటుందన్నారు. ఈ నెల 15వ తేదీ లోపు అర్హులైన ఎస్సీ నిరుపేదలు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

లోటస్‌పాండ్‌లో స్కూల్ కౌన్సిల్ ఎలక్షన్లు


ఓటుహక్కు వినియోగించుకుంటున్న విద్యార్థులు

జమ్మికుంట: పట్టణంలోని లోటస్‌పాండ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ కౌన్సిల్ ఎలక్షన్లు మంగళవారం నిర్వహించారు. అనంతరం పాఠశాల చైర్మన్ పుల్లూరి సంపత్‌రావు మాట్లాడుతూ ఓటుహక్కు విలువ తెలుసుకోవడానికి, ప్రజాస్వామ్య పద్ధతులను పాఠశాలస్థాయి నుంచే తెలుసుకోవడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో దయాకర్‌రావు, విద్యాసాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరసనలు

హుజూరాబాద్ టౌన్: విద్యుత్ కార్మికులను రెగ్యులరైజ్ చేయడానికి వ్యతిరేకంగా కొందరు కోర్టుకు వెళ్లడాన్ని నిరసిస్తూ మంగళవారం టీటఫ్ హుజూరాబాద్ డివిజన్ ఆధ్వ ర్యంలో ఉద్యోగులు విధులు బహిష్కరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో బోయపాటి చెన్నయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి విద్యుత్ సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని కోరుతూ 13 యూనియన్లు తెలంగాణ ట్రేడ్ యూనియన్ ఫ్రంట్‌గా ఏర్పడి నిరసన కార్యక్రమాలు చేశాయని, 30వేలకు పైగా ఉద్యోగులతో వరంగల్ మహాధర్నా చేయడంతో మేనేజ్‌మెంట్, రాష్ట్ర ప్రభుత్వం 20,903 కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేసిందన్నారు. ఈ క్రమంలో సీఎండీలు విలీన ఉత్తర్వులు జారీ చేయడంతో కార్మికులు ఉద్యోగులలో చేరారని అన్నారు. అయితే కొందరు వ్యక్తులు దీనిపై కోర్టులో కేసు వేయడంతో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీటఫ్ చైర్మన్ సీహెచ్ తిరుపతిరెడ్డి, నాయకులు నూరుల్లా, మహేందర్‌రావు, మల్లయ్య, అయిలయ్య, కె శ్రీనివాస్, మహేశ్వర్, కనకయ్య, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.


హుజూరాబాద్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం ఎదుట ధర్నా..

హుజూరాబాద్ రూరల్: మండలంలోని కేసీ క్యాంప్‌లోని ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం ఎదుట మంగళవారం హుజూరాబాద్ డివిజన్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు విధులు బహిష్కరించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగులను సంస్థలో విలీనం చేసినందుకు వ్యతిరేకంగా కొందరు వ్యక్తులు కోర్టుకు పోయినందుకు నిరసనగా ధర్నా చేస్తున్నామన్నారు. అలాగే టీఆర్‌వీకేస్ ఆధ్వర్యంలో డీఈ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణపై కోర్టులో పిటిషన్ వేయడాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం డీఈ తిరుపతికి వినతి పత్రం అందజేశారు.


డీఈకి వినతి పత్రం అందజేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాటిపాముల తిరుపతయ్య, రాజయ్య, లోకిలి రవి, ఆనందం, సంపత్‌రెడ్డి, సంపత్, అమర్, భాస్కర్, సమ్మయ్య, దేవరాజ్, చంద్రశేఖర్, తిరుపతి, నారాయణ, టీటఫ్ చైర్మన్ తిరుపతిరెడ్డి, నూరుళ్ల, మహేందర్‌రెడ్డి, డి మల్లయ్య, సీహెచ్ ఐలయ్య, శ్రీనివాస్, మహేశ్వర్, సంజీవరావ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

గంగిరెద్దుల కులస్థుల ధర్నా

గంగిరెద్దులతో ప్రదర్శన


ధర్నాలో ప్రదర్శననిస్తున్న గంగిరెద్దుల కులస్థులు

హుజూరాబాద్ టౌన్: గంగిరెద్దుల కులస్థులను బీసీ నుంచి ఎస్టీలోకి తక్షణమే చేర్చాలని గంగిరెద్దుల కులస్థులు హుజూరాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం ధర్నా, రాస్తారోకో చేపట్టారు. గంగిరెద్దులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గంగిరెద్దుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు గుణకనాల సీతన్న, గౌరవ అధ్యక్షుడు జన్నాబోయిన వెంకన్నలు మాట్లాడుతూ గంగిరెద్దుల కులస్థుల కోసం ప్రత్యేక ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులను ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించాలన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా గంగిరెద్దుల కులస్థులు వెనుకబడి ఉన్నారన్నారు. ఏ కులం మంత్రి ఆ కులానికి మేలు చేసుకుంటున్నారని, ప్రభుత్వ పథకాలు గంగిరెద్దులకు అందట్లేదన్నారు. గంగిరెద్దులలో కనీసం వార్డు మెంబర్ కూడా లేడన్నారు. అడుక్కునే వారుంటే బంగారు తెలంగాణ ఎలా అవుతుందని ప్రశ్నించారు. యువతకు వృత్తులలో శిక్షణ ఇవ్వాలని, రూ. 5లక్షల రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భిక్షాటన చేసే కుటుంబాలకు మూడెకరాల భూమి, ఇళ్లు కట్టించాలని కోరారు. గురుకులాలలో ఎలాంటి ఎంట్రెన్ లేకుండా సీట్లు కేటాయించాలన్నారు. డిమాండ్లను పరిష్కరించకుంటే అసెంబ్లీ వరకు చిప్పలు, జోలెలు, గంగిరెద్దులతో వెళ్లి పిల్లపాపలతో పాదయాత్రగా వెళ్లి ధర్నా చేపడుతామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జిడ్డి కనుకయ్య, జిల్లా అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

'దళితుల పట్ల వివక్ష చూపితే కఠిన చర్యలు'

హుజూరాబాద్ రూరల్: దళితుల పట్ల వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని బోర్నపల్లి గ్రామ పరిధిలో ముక్కపల్లె గ్రామంలో అధికారులు పౌరహక్కుల దినోత్సవం (సివిల్స్ రైట్స్ డే) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దళితుల పట్ల అంటరాని తనం పాటించ వద్దన్నారు. పట్టుదలకు పోయి ప్రాణాలపైకి తెచ్చుకోవదని, ఏమైనా సమస్యలుంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషశ్రీ, ఈవోపీఆర్డీ జయశ్రీ, మండల వ్యవసాయాధికారి సునీల్‌కుమార్, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐ లింగారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నీరటి మాణిక్యం, ఏపీఎం తిరుపతి, జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వేల్పుల విజయ్‌కుమార్, సర్పంచ్ మాసాడి స్వరూప-సమ్మారావు, ఉపసర్పంచ్ గంట శంకరయ్య, ఎంపీటీసీ గుంపుల సమ్మయ్య, బీసీ వేల్ఫేర్ జూనియర్ అసిస్టెంట్ శ్రావణ్, ఎమ్మార్సీ రవిబాబు, పంచాయతీ కార్యదర్శి రేవంత్‌రెడ్డి, వీఆర్వో రవీందర్, గ్రామస్థులు, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం

- **కేక్ కట్ చేసిన మంత్రి ఈటల**

హుజూరాబాద్ టౌన్: ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని మంగళవారం హుజూరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఈటల రాజేందర్ హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, టీఆర్‌ఎస్ నాయకులు బండ శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న మంత్రి ఈటల రాజేందర్

విద్యార్థులకు అవగాహన

వీణవంక: మండలంలోని ఘన్ముక్ల గ్రామంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పోలీసు కళాబృందంచే మంగళవారం విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మ్మికుంట రూరల్ సీఐ నారాయణ, ఎస్‌ఐ దామోదర్‌రెడ్డి, ఏఎస్‌ఐ దేవారెడ్డి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి, విద్యార్థులు, పోలీసు కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

జమ్మికుంట రూరల్: ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు దొగ్గల భాస్కర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న రిలే దీక్షలు మంగళవారం 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, శ్రీనివాస్, గణేష్, తిరుపతి, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

వీణవంకలో..

వీణవంక: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రిలే దీక్ష చేపట్టారు. పార్లమెంట్ సమావేశాల్లో ఏబీసీడీ ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ రిలే దీక్ష చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభు, అంబాల మధునయ్య, బోయిని సమ్మయ్య, జీడీ వెంకటస్వామి, గాజుల రామయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శీతల్ భవానీ ఉత్సవాలు

సైదాపూర్: శీతల్ భవానీ ఉత్సవాలను మండలంలోని నల్లేనితండాలో గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజనులు ఊరు బయట ఉన్న సీత్లా భవానీ వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీజీవిస్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ భాస్కర్, హుజూరాబాద్ నగర పంచాయతీ కౌన్సిలర్ యాదగిరి, డిస్ట్రిక్ట్ సెక్రెటరీ భిక్షపతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

'హామీల అమలులో టీఆర్‌ఎస్ విఫలం'

ఇల్లందకుంట: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో టీఆర్‌ఎస్ విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి రాములు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పూటకో మాట మారుస్తున్నారని ఎద్దేవా చేశారు. కరీంనగర్ జిల్లాలో వర్షపాతం తక్కువగా నమోదైనందున రైతులకు ఈ ఏడాది నుంచి ఎకరానికి రూ.4 వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆంధ్రజ్యోతి 5 కరీంనగర్
బుధవారం 2 ఆగస్టు 2017

ఆర్య వైశ్య కార్పొరేషన్ కోసం పోస్టుకార్డుల ఉద్యమం

కరీంనగర్ టౌన్: 1000 కోట్ల రూపాయలతో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం పోస్టుకార్డుల ఉద్యమం చేపడుతున్నట్లు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి రాజేందర్ పేర్కొన్నారు. మంగళవారం వైశ్యభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏవీ మల్లికార్జున్, పడమటింటి సంతోష్‌కుమార్, తొడుపునూరి రాకేష్ కుమార్, చింతకింది వేణుకుమార్, చిట్టుమల్ల ప్రశాంత్, జిడిగె సాయికృష్ణ, ఎవి సతీష్, గుడాల సంతోష్, వేణు వర్మ, నేతి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సిలిండర్ల సబ్సిడీ ఎత్తివేతపై కాంగ్రెస్ నిరసన



సిలిండర్‌లను మోస్తూ నిరసన తెలుపుతున్న గుగ్గిళ్ల జయశ్రీ, తదితరులు

టవర్‌సర్కిల్: కేంద్రం సిలిండర్లపై సబ్సిడీ ఎత్తివేతకు నిరసనగా మంగళవారం నగరంలోని ఇందిరాచౌక్‌లో కాంగ్రెస్ నాయకురాలు గుగ్గిళ్ల జయశ్రీ ఆధ్వర్యంలో వంటావార్పుతో నిరసన వ్యక్తం చేశారు. కట్టె పొయ్యిలతో వంట చేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబాలపై కేంద్ర ప్రభుత్వం వివక్ష ధోరణి అవలంభిస్తోందన్నారు. మోడీ పాలనలో పేదోళ్లను దోచి పెద్దోళ్లకు పెట్టే కార్యాచరణ అమలవుతోందన్నారు. సిలిండర్లపై సబ్సిడీ ఎత్తివేత నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. మధ్య తరగతి మహిళలు కంట తడి పెట్టే విధంగా నిర్ణయం తీసుకున్న మోడీ ప్రభుత్వం మహిళల కన్నీళ్లలో కొట్టుకు పోతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కర్ర సత్యప్రసన్నారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉప్పరి రవి, బీసీ సెల్ అధ్యక్షుడు దిండిగాల మధు, మాజీ కార్పొరేటర్ పడిశెట్టి భూమయ్య, పొన్నం శ్రీను, నాగుల లక్ష్మి, చంద్రకళ, ఉయ్యాల మాధవి, యూత్ కాంగ్రెస్ నాయకులు సుధీర్‌రెడ్డి, రెహమాన్, ప్రకాశ్, ముక్క భాస్కర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ క్లబ్ ఆఫ్ నగర అధ్యక్షుడిగా భాస్కర్



కరీంనగర్ టౌన్: గాంధీ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షుడిగా మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ తాటికొండ భాస్కర్‌ను నియమిస్తూ గాంధీ క్లబ్ ఇండియా చైర్మన్ ఘంటసాల బంగారుబాబు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను చేపడతానని భాస్కర్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక



ఎన్‌కె రాజు



టీఆర్ రెడ్డి

టవర్‌సర్కిల్: ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్(ఈయూ) కరీంనగర్ రీజియన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం రాష్ట్ర కార్యదర్శులు రాజిరెడ్డి, జక్కుల మల్లేశం గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ రీజియన్ ఈయూ అధ్యక్షుడిగా ఎన్‌కె రాజు, కార్యదర్శిగా టీఆర్ రెడ్డిలు, డివిజినల్ కార్యదర్శిగా కెఆర్ రెడ్డి, డివిజినల్ అధ్యక్షుడిగా ఎల్ ప్రకాశ్ నాయక్ ఎన్నికైనారు. ఉమ్మడి రీజియన్ లోని 10 డిపోలో అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైనట్లు వారు తెలిపారు.

వైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

● వాసవీ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం అధ్యక్షుడు రాచమల్ల భద్రయ్య

కరీంనగర్ టౌన్: ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్యుల అభ్యున్నతి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేయి కోట్ల రూపాయలతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వాసవీ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం అధ్యక్షుడు రాచమల్ల భద్రయ్య కోరారు. మంగళవారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద వైశ్యులను ఆదుకోవాలని కోరారు. ఈసమావేశంలో ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గసభ్యుడు తొడుపునూరి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి పాల్తెపు మల్లికార్జున్, పాల్తెపు శ్రీనివాస్, నల్ల మహేందర్, పెద్ది సురేశ్, కొండ రఘురాములు, పెద్ది మునీందర్, గుండ రాధకిషన్, ఎలగందుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో కరీంనగర్ భజన మండలి సంకీర్తనలు



భజన చేస్తున్న మండలి సభ్యులు

కరీంనగర్ కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానాలు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆహ్వానం మేరకు తిరుమలకు వెళ్లిన కరీంనగర్‌కు చెందిన శ్రీ శివరామకృష్ణ భజన మండలి సభ్యులు మంగళవారం అఖండ హరినామ భజన సంకీర్తన వేదికపై భజనలు, కీర్తనలు ఆలపించి యాత్రికులను, శ్రోతలను అలరించారు. 16 మంది బృందం సభ్యులు ఇందులో పాల్గొనగా టీటీడీ వారు వారిని శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు గర్రెపెల్లి నాగభూషణం, చల్లా మోహన్‌రెడ్డి, కోశాధికారి దేవిశెట్టి హన్మాండ్లు, ఆంజనేయులు, అంజన్‌కుమార్, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్, కిషన్, విఠల్, శివయ్య, ఎన్ రవీందర్, కొమురవెల్లి, కృష్ణస్వామి, ఎం రవీందర్, కైలాసం, ప్రభాకర్, పాల్గొన్నారు.

ఉత్తమ కవితా పురస్కారాన్ని పొందిన గజేందర్‌రెడ్డి



పురస్కారాన్ని అందుకుంటున్న గజేందర్‌రెడ్డి

కరీంనగర్ కల్చరల్: కిరణ్ సాంస్కృతిక సమాఖ్య శ్రీత్యాగరాయగాన సభ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శ్రీకళా సుబ్బారావు కళావేదిక ఆడిటోరియంలో మంగళవారం భరోసా అనే అంశంపై జాతీయ స్థాయిలో జరిపిన కవితల పోటీ విజేతలకు ఉత్తమ కవితా పురస్కారాలు ప్రదానం చేశారు. విజేతలైన 10 మందిలో కరీనగర్ జిల్లాకు చెందిన కవి ఎ గజేందర్‌రెడ్డి ఉన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ ఉపకులపతి ప్రముఖ కవి ఆచార్య ఎన్ గోపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభకు దూరదర్శన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ పాలకుర్తి మధుసూధన్‌రావు అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథిగా గాన సభ అధ్యక్షుడు విఎస్ జనార్థనమూర్తి, ప్రత్యేక ఆహ్వానితులుగా సినర్జి విద్యా సంస్థల అధ్యక్షుడు డాక్టర్ ఎన్ఆర్‌కె రెడ్డి, ఆత్మీయ అతిథిగా సాహితీ కిరణం మేనేజర్ పొత్తూరి జయలక్ష్మి, సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు వెంకట సుబ్రహ్మణ్యం, భాను పాల్గొన్నారు. ఉత్తమ కవితా పురస్కారం పొందిన గజేందర్‌రెడ్డిని జిల్లా సాహితీ వేత్తలు దాస్యం సేనాధిపతి, గంప ఉమాపతి, డాక్టర్ బొద్దుల లక్ష్మయ్య, మరిపల్లి శ్రీనివాస్, జి కాళిదాసు, అనుముల దయాకర్, వాసం శివనారాయణ, ఇస్రత్ సుల్తానా, కంటె రాంచందర్, కోడూరి రవి, తదితరులు అభినందించారు.

టీచర్లను నియమించాలని డీఎస్‌యూ ఆధ్వర్యంలో ధర్నా



నిరసన తెలుపుతున్న నాయకులు

కొత్తపల్లి: మండలంలోని రేకుర్తి గ్రామంలోని ఎస్‌టీ ఆశ్రమ పాఠశాలలో ఇంగ్లీష్, మ్యాథ్స్ ఫిజిక్స్ టీచర్లను నియమించాలని డీఎస్‌యూ జిల్లా ఇంచార్జి జనార్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. జనార్ధన్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల సమస్యల వలయంగా మారిందని తెలిపారు. ఇప్పటికి ఇంగ్లీస్ తరగతులు జరగడం లేదని, 8వ తరగతి వారికి మ్యాథ్స్, ఫిజిక్స్ క్లాసులు జరగడం లేదన్నారు. కార్యక్రమంలో డిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు సాయి, ఉదయ్, శ్రీకాంత్, రంజిత్, సంపత్, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేయూ ప్రవేశార్హత పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

శాతవాహన యూనివర్సిటీ: కాకతీయ విశ్వవిద్యాలయం ఓపెన్ యూనివర్సిటీ ద్వారా బీఏ, బీకాం కోర్సులలో ప్రవేశం కోసం నిర్వహించే అర్హత పరీక్ష కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ జూనియర్ (ఆర్ట్స్ అండ్ కామర్స్) ప్రిన్సిపాల్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు, కో ఆర్డినేటర్ మిరాజ్ మహమూద్‌లో ఒక ప్రకటనలో తెలిపారు. ఏ విద్యార్హత లేకుండా 30 జూన్, 2017 వరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు అర్హులని తెలిపారు. అక్టోబర్ 10న నిర్వహించే అర్హత పరీక్షకు హాజరు కావల్సిన అభ్యర్థులు అక్టోబర్ 1 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు నేరుగా అడ్మిషన్ తీసుకోవచ్చుని వివరించారు. ఇతర వివరాల కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళశాలలో సంప్రదించాలన్నారు.

ఎంప్లాయిమెంట్ కార్డుల పునరుద్ధరణ

కరీంనగర్ టౌన్: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల 01-01-2000 నుంచి 31-07-2017 వరకు రెన్యూవల్ గడువు ముగిసిన ఎంప్లాయిమెంట్ కార్డులు పునరుద్ధరించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఒరిజినల్ ఎంప్లామెంట్ కార్డు, ఎస్ఎస్‌సి మెమోతోపాటు విద్యార్హతల మెమోలు, కులం సర్టిఫికెట్లు జిరాక్స్‌లతో పనిదినాల్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటలోపు ఉపాధి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. డిసెంబర్ 31వ తేదీ వరకు అవకాశం ఉంటుందని, జిల్లాలోని యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఐటీఐ అభ్యర్థులు రిపోర్టు చేయాలి

కరీంనగర్ టౌన్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో 2017-18 విద్యా సంవత్సరానికి మొదటి విడతలో సీట్లు పొందిన అభ్యర్థులు బుధవారం సాయంత్రం 5 గంటలలోపు రిపోర్టు చేయాలని, లేని యెడల వారు సీటు కోల్పోతారని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బి సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 188 సీట్లకుగాను 77 సీట్లు, ప్రైవేట్ ఐటీలలో 1646 సీట్లకుగాను 360 సీట్లు నిండాయని తెలిపారు. ఈ నెల 3 నుంచి 8 వరకు www.iti.telangana.gov.in లో రెండో విడత వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలని కోరారు.

షెడ్యూల్ కులాల నిరుద్యోగుల రుణాల దరఖాస్తు గడువు పొడగింపు

కరీంనగర్ టౌన్: జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగులకు బ్యాంకుల ద్వారా వివిధ పథకాల కింద అందిస్తున్న రుణాల దరఖాస్తు గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడగించినట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పెరిక యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలి'

సుభాష్‌నగర్: టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలని ఎబీవీపీ జోనల్ ఇన్‌చార్జి చిక్కుల కిరణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ వరుస వైఫల్యాల కారణంగా ఎంతో మంది నిరుద్యోగ యువత ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న 1300 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్, నక్క అరుణ్, శ్రీనివాస్, మహేశ్, రామకృష్ణ, గణేశ్, సాయి ప్రకాశ్, భరద్వాజ్, వెంకటసాయి, రాజశేఖర్, నరేష్, విక్రం, సాయి, శ్రీకాంత్, అజేయ్, అనిల్, శివ, రాకేష్, మనోజ్, ప్రవీణ్, రఘు, శివరాం, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను నాటి.. సంరక్షించాలి

టవర్‌సర్కిల్: ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని నగర డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేశ్ పిలుపు నిచ్చారు. నగరంలోని 18 వడివిజన్ శివాలయంరోడ్‌లో మంగళవారం ఆయన డివిజన్‌వాసులకు పూలు, పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మాట్లాడారు. దాదాపు 300 మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చల్లా హరిశంకర్, యువజన సంఘం నాయకులు కిరణ్‌కుమార్; మధు, అనిల్, శ్రీరాముల కుమార్;శబన, రమ, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి. WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

మానకొండూర్	91005 73922
తిమ్మాపూర్	94949 90900
శంకరపట్నం	98665 69102
గన్నేరువరం	94413 92974
చిగురుమామిడి	94402 84269

ఆంధ్రజ్యోతి
5*
మానకొండూర్
బుధవారం 2 ఆగస్టు 2017
మానకొండూర్ । తిమ్మాపూర్ । శంకరపట్నం । గన్నేరువరం । చిగురుమామిడి

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్పష్టం చేశారు. మండలంలోని పచ్చునూర్‌లో మహిళా సంఘం నూతన భవన నిర్మాణానికి మంగళవారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘం సభ్యులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారనే ఉద్దేశ్యంతో నూతన భవనం మంజూరు చేశామన్నారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు జీవీ రామకృష్ణారావు, ఎంపీపీ మాతంగి లింగయ్య, వైస్ ఎంపీపీ దేవ సతీష్‌రెడ్డి ఏయంసీ చైర్మన్ మల్లగల్ల నగేష్, గ్రామ సర్పంచ్ గోపు నర్సింహరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తాల్లపల్లి శేఖర్ గౌడ్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు కిషన్ పాల్గొన్నారు.

మానకొండూర్‌లోని పెద్ద చెరువు కట్టపై విగ్రహాలు ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. మిషన్ కాకతీయ పనులను పరిశీలించి కట్టపై సర్ధార్ పాపారాయుడు, బతుకమ్మ విగ్రహాల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు.

తిమ్మాపూర్: తెలంగాణ ప్రభుత్వం అంతరించి పోతున్న కుల వృత్తులకు పెద్దపీఠ వేస్తోందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలిపారు. మండలంలోని కొత్తపల్లిలో యాదవులకు సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఉల్లెంగుల పద్మ, ఎంపీపీ బూడిద ప్రేమలత, వైస్ ఎంపీపీ పొన్నాల భూలక్ష్మి, తిమ్మాపూర్ సర్పంచ్ మాతంగి స్వరూప, అల్గునూర్ ఎంపీటీసీ స్వామిరెడ్డి, పశు వైద్యాధికారి వాసుదేవ్, ఉపసర్పంచ్ తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్‌లు జితేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాతంగి లక్ష్మణ్, విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.


మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న, గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రసమయి

విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు మంచి విద్యను అందించాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని ఎల్ఎండీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఆయన భవిత కేంద్రాన్ని ప్రారంభించారు. భవిత కేంద్రం వద్ద పిల్లలతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ జడ్పీటీసీ ఉల్లెంగుల పద్మ, ఎంపీపీ బూడిద ప్రేమలత, వైస్ ఎంపీపీ పొన్నాల భూలక్ష్మి, సర్పంచ్ మాతంగి స్వరూప, ఎంఈఓ లక్ష్మన్‌రావు, ఎస్ఐ కృష్ణారెడ్డి, తిమ్మాపూర్ టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జోగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాతంగి లక్ష్మన్, ఎంపీటీసీ స్వామిరెడ్డి, భవిత రిసోర్స్ పర్సన్ గణేశ్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మీజిల్స్ రూబెల్లా టీకాపై అవగాహన

గన్నేరువరం: మీజిల్స్ రూబెల్లా టీకాపై డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జి రవీందర్ అధ్యక్షతన మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో మీజిల్స్ రూబెల్లా టీకాపై ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లకు హెల్త్ సూపర్‌వైజర్ సంపత్ అవగాహన కల్పించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయసు గల వారందరికీ టీకా వేయించాలని తెలిపారు. ఈనెల 17 నుంచి 5 వారాల పాటు టీకాలు వేస్తామని చెప్పారు. ఆగస్టు 10న నులి పురుగుల దినోత్సవం సందర్భంగా వాటి నివారణపై అవగాహన కల్పించారు. టీకాలు వేయించుకోవడం ద్వారా మీజిల్స్ వల్ల కలిగే మరణాలు, రూబెల్లా వల్ల కలిగే అంగవైకల్యాలను నివారించవచ్చన్నారు.

భూములపై అధికారుల బహిరంగ విచారణ

శంకరపట్నం: స్థానిక తహసీల్దార్ రాజేశ్వరి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు మంగళవారం పలు గ్రామాలలో భూములపై బహిరంగ విచారణ చేపట్టారు. కల్వల, అర్కండ్ల, కరీంపేట, ముత్తారం, గ్రామాలకు సంబంధించిన సర్వే నంబర్లలోని విస్తీర్ణం కలిగిన భూముల రికార్డులను పరిశీలించారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. భూమల రికార్డులలో గతంలో పని చేసిన అధికారులు మామూళ్లకు కక్కుర్తి పడి రికార్డులలో పేర్లను తప్పులుగా నమోదు చేయడంపై రైతులు అధికారులకు వివరించారు. గతంలో పంచాయతీ కార్యదర్శులుగా పనిచేసిన వారు వీఆర్వోలుగా కొనసాగి భూములకు సంబంధించిన రికార్డులలో గోల్‌మాల్ చేసి మోసం చేసినట్లు రైతులు అధికారులకు వివరించారు. కొందరు వీఆర్వోలు నకిలీ పాసు పుస్తకాలు జారీ చేసి మోసం చేశారని తెలిపారు. కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ శ్రీనివాస్, పలు గ్రామాల వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

గన్నేరువరం: మండలంలోని గోపాల్‌పూర్, పారువెల్ల, యస్వాడ, ఖాసీంపేట గ్రామాల్లో మంగళవారం తహసీల్దార్ జయంత్ ఆధ్వర్యంలో భూముల రికార్డులను పరిశీలించారు. తహసీల్దార్ జయంత్ మాట్లాడుతూ భూముల రికార్డులు సరి చేయడానికి అధికారులు రైతుల వద్దకే వచ్చి మోకాపై చూసి తప్పులు ఉంటే సవరిస్తారన్నారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని ప్రభుత్వ భూముల వివరాలు, లావాణి పట్టాలు, ఏ రైతుకు ఎన్ని ఎకరాలు ఉన్నాయన్నది రెవెన్యూ రికార్డుల ప్రకారం పరిశీలన జరిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్‌కమ్రోద్దీన్, గిరిదావర్ శంకర్, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

కంప్యూటరీకరణతో సహకార సంఘాల బలోపేతం

● నాబార్డు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమలోర్‌పవనాథన్

మానకొండూర్: కంప్యూటరీకరణతో సహకార సంఘాలు బలోపేతామవుతాయని నాబార్డు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమలోర్‌పవనాథన్ అన్నారు. మండలంలోని గట్టుదుద్దెనపల్లి సహకార సంఘాన్ని ఆయన మంగళవారం సందర్శించి ఆన్‌లైన్ కంప్యూటరీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో 63వేల సహకార సంఘాల కంప్యూటరీకరణతో పాటు సహకార బ్యాంకుల కోరు బ్యాంకింగ్ సిస్టంతో అనుసందానం చేయడానికి రూ.1900 కోట్లతో కేంద్ర ప్రభుత్వం, నాబార్డు ద్వారా చేస్తున్నట్లు తెలిపారు. సహకార సంఘాల కార్యకలాపాలు, లావాదేవీలను కంప్యూటరీకరణతో సులభంగా, సమర్థవంతంగా చేయవచ్చన్నారు. కంప్యూటరీకరణ ద్వారా సహకార బ్యాంకుల కోరు బ్యాంకింగ్ అనుసంధానించడం ద్వారా సహకార సంఘాల లావాదేవీలు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా జరుగవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. గత సంవత్సరం రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా పైలెట్ ప్రాజెక్టు కింద ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆరు సంఘాలు గట్టుదుద్దెనపల్లి, చొప్పదండి, సుల్తానాబాద్, హుస్నాబాద్, రాయికల్ సోసైటీలను ఎంపిక చేశామని తెలిపారు. ఈ సిస్టం విజయవంతం కావడంతో రాష్ట్రంలోని 904 సంఘాలలో కంప్యూటరీకరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. మొదటి ఫేస్ కింద 798 సంఘాలను గుర్తించగా 525 సంఘాలలో కంప్యూటరీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. టిస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని సహకార సంఘాలు కంప్యూటరీకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. అంతకుముందు గట్టుదుద్దెనపల్లి, సొసైటీ ద్వారా రైతులకు అందుతున్న పథకాలను ఆయన స్వయంగా అడిగి తెలసుకున్నారు. దీని పరిధిలో రైతులకు ఎరువులు, విత్తనాలు, పంటరుణాలు, పెట్టుబడి రుణాలు, బంగారం వ్యవసాయేతర రుణాలను అందించడం అభినందనీయమన్నారు. టిస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు మాట్లాడుతూ నాబార్డు సహకారంతో రాష్ట్రంలోని సోసైటీలలో కంప్యూటరీకరణ వేగవంతం అవుతుందన్నారు. ఈ పద్ధతిని దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు నాబార్డు చర్యలు తీసుకుంటుందన్నారు. గట్టుదుద్దెనపల్లి సోసైటీలో 18 రకాల సేవలు రైతులకు అందుతున్నాయని చెప్పారు. కంప్యూటరీకరణతో రైతులకు అందుతున్న సేవలపై డిప్యూటీ జనరల్ మేనేజర్ సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. బ్యాంకుల ద్వారా నాబార్డుతో పాటు రాష్ట్రంలోని అన్ని బ్యాంకులకు సమాచారం అందించడం సులువుగా ఉంటుందన్నారు. కార్యాలయ ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కను నాటారు. కార్యక్రమంలో నాబార్డు సీజియం డాక్టర్ రాదాక్రిష్ణన్, జీఎం సత్యప్రసాద్, ఏజీఎం రవిబాబు, సత్యనారాయణ, సంఘం అధ్యక్షుడు బుడిగె కొండయ్య, ఉపాధ్యక్షుడు బండపల్లి సత్తయ్య, పాలకవర్గం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.


గట్టుదుద్దెనపల్లి సోసైటీలో కంప్యూటరీకరణను పరిశీలిస్తున్న అమలోర్‌పవనాథన్

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

శంకరపట్నం: గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహించేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని తహసీల్దార్ రాజేశ్వరి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9,10వ తరగతి విద్యార్థులందరికీ కులం సర్టిఫికెట్ మంజూరుకు ప్రధానోపాధ్యాయులు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేయాలని సూచించారు. ఈ సర్టిఫికెట్లను పరిశీలించి యుద్ధ ప్రతికపాదికపై జారీ చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నా వాటిని ప్రధానోపాధ్యాయులు తీసుకొని ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంఈవో శ్రీనివాస్, పలు గ్రామాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్‌లో పోలీసుల విచారణ

శంకరపట్నం: మండలంలోని లింగాపూర్‌లో మంగళవారం రాత్రి పోలీసులు ప్రత్యేక విచారణ చేశారు. మిషన్ భగీరథకు సంబంధించిన పైపులకు బిగించే జాలీలు ఇటీవల ఎవరో ఎత్తుకెళ్లడంతో పోలీసులు విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన కొందరి వద్ద సామాగ్రిని కనుగొన్న పోలీసులు బాధితులను విచారించి దొంగలించబడిన సామాగ్రిని గుర్తించినట్లు తెలిసింది.

అనిల్‌కుమార్‌కు ఉద్యోగుల అభినందన

తిమ్మాపూర్: జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ (సీఈ) అనిల్‌కుమార్ ఇంజనీర్ ఇన్‌చీఫ్ (ఈఎన్‌సీ)గా పదోన్నతి పొందినందుకు పలు ఉద్యోగ సంఘ నాయకులు, ఇంజనీర్లు, ఉద్యోగస్తులు ఆయనను అభినందించారు. ఎల్ఎండీ కాలనీలోని అనిల్‌కుమార్ కార్యాలయ చాంబర్‌లో టీఎన్జీవో ఎల్ఎండీ యూనిట్ అధ్యక్షుడు మామిడి రమేశ్, కార్యదర్శి పోలు కిషన్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి వి అమరేందర్‌రెడ్డి, జి శ్రీనివాస్, ప్రసాద్‌రెడ్డి, సత్తయ్య, ధనలక్ష్మి, శ్రీనివాస్‌లు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. పదోన్నతి పొందిన అనిల్‌కుమార్‌ను టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు అభినందించారు. అధ్యక్షుడు ఆసద్, చంద్రశేఖర్, అంజయ్య, సాయిలు, మధుకర్, శేఖర్‌రెడ్డి, సరిత, రమేశ్, కేశవస్వామి, రవీందర్‌రెడ్డి, ముబిన్‌లు అనిల్‌కుమార్‌కు పుష్పగుచ్చాన్నిచ్చారు.

శ్రీచైతన్యలో ప్రాజెక్టు రిపోర్టు సమీక్ష

తిమ్మాపూర్: శ్రీచైతన్య కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు ప్రాజెక్టు రిపోర్టు సమీక్షపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రాజెక్టు రిపోర్టు తయారీలో ఎదురైన క్షేత్రస్థాయి అనుభవాలు భవిష్యత్ ఎదుగుదలకు దోహదపడతాయన్నారు. సమావేశంలో విద్యార్థులు తమ ప్రాజెక్టులను వివరించగా అధ్యాపకులు పలు సవరణలు, సిఫారసులు చేశారు. ఉత్తమ ప్రాజెక్టులుగా ఎంపికైన 10 మంది విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నీలిమ, డాక్టర్ నరేందర్, శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రాజెక్టును వివరిస్తున్న ఎంబీఏ విద్యార్థిని

ఒకరిపై కేసు నమోదు

చిగురుమామిడి: మండలంలోని ఉల్లంపల్లికి చెందిన జేరిపోతుల పద్మ అనే మహిళా రైతుకు చెందిన పత్తి చేనును ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. అదే గ్రామానికి చెందిన బుల్లి కొంరయ్య సోమవారం రాత్రి పత్తి చేనును పూర్తిగా పీకి వేశాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

తల్లిపాల వారోత్సవాలు

శంకరపట్నం: మండలంలోని గద్దపాకలో మంగళవారం ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై వివరించారు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు నిత్యం అందించే పౌష్టికాహారంపై వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుర్రాల తిరుపతిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కోయ్యడ పరుశురాములు, అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేసీఆర్, కేటీఆర్ బినామీలే ఇసుక మాఫియాను నడిపిస్తున్నారు

● విరసం నేత వరవరరావు



బాధితులను పరమార్శించి బయటకు వస్తున్న వరవరరావు, అనంతరం విలేకరులతో మాట్లాడుతూ...

కరీంనగర్ క్రైం : తెలంగాణలో కేసీఆర్, కేటీఆర్ బినామీలే ఇసుకమాఫియాను నడిపిస్తున్నారని విరసం నేత వరవరరావు అన్నారు. ఆయన మంగళవారం కరీంనగర్ జైలులో నేరెళ్ళ బాధితలును పరామర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇసుక మాఫియాకు చెందిన లారీలను ఇతర ఆస్తులను స్వాధీనం చేసుకుని ఇసుకలారీల ప్రమాదాల్లో మరణించిన బాధిత కుటుంబాలకు పరిహారంగా అందించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే మావోయిస్టు ఎజెండా అమలు చేస్తానన్న కేసీఆర్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చి డబుల్ బెడ్‌రూం, దళితులకు 3 ఎకరాల భూమి అందించటంలో విఫలమయ్యారని అన్నారు. గోదావరి ఉపనదుల నుంచి అక్రమంగా తీస్తున్న ఇసుకను సింగపూర్, మలేషియా బహుళజాతి కంపెనీలకు తరలిస్తూ అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకుంటున్న ఇసుకమాఫియాపై హత్య, హత్యాయత్నం కేసు నమోదు చేయాలని వరవరరావు డిమాండ్ చేశారు.

సిరిసిల్లలో రైతాంగ పోరాటంలో నిమ్మపెల్లిలో ప్రజలు ఎదురుతిరిగి భూస్వాముల మెడలో చెప్పుల దండతో ఊరేగించారని అదే పరిస్థితి వస్తుందని గుర్తుచేశారు. నేరెళ్ళ ఘటనలో పోలీసుల ఆగడాలు ఎమర్జెన్సీని తలపిస్తున్నదన్నారు. సిరిసిల్లలో ఇసుక మాఫియాను నడిపిస్తున్న గోల్డ్‌సాండ్ సంస్థ కేసీఆర్, కేటీఆర్ బంధువులు సంతోష్‌రావు, శ్రీనివాస్‌రావులు కింగ్‌పిన్స్ అన్నారు. సిరిసిల్ల ప్రాంతంలో 6 నెలల్లో ఇసుకమాఫియా 8 మంది ప్రాణాలను బలిగొందన్నారు. బాధితుల పురుషాంగాలకు కరెంట్‌షాక్ ఇచ్చారని, స్వయంగా ఎస్పీవిశ్వజిత్ బాధితులను కిందపడేసి తొక్కారని అన్నారు. కొందరికి కిడ్నీ సమస్య, ఎముకలు విరిగాయన్నారు. ఒక బాధితుడిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారని తెలిపారు. డిల్లీలో అవార్డు పొంది, రెండుసార్లు సర్పంచ్‌గా పని చేసిన మాజీసర్పంచ్ బానయ్యను రాజకీయ కక్షతోనే అరెస్టు చేశారన్నారు.

ఇసుక లారీలను అడ్డుకునే అవకాశం, ప్రశ్నిస్తారని తెలిసి బానయ్యపై ఎ1గా కేసు నమోదే చేశారని ఆరోపించారు. ఇసుకమాఫియా ఆగడాలపై ఆరోపణలు చేసినవారిని నిందితులగా చేర్చారని, నేరాలు చేసినవారిని ఆరోపనలు చేస్తున్న వారిగా చేయటంతో నేరమే అధికారమై ప్రజలను వేధిస్తున్నదన్నారు. దేశవ్యాప్తంగా ఇసుక, మైనింగ్, లిక్కర్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయని అన్నారు. ఇసుక మాఫియా, ఎస్పీలను ముద్దాయిలుగా చేసి జైలులో పెట్టాలని డిమాండ్ చేశారు. నేరెళ్ళ ఘటనకు సంబంధించి మూడు గ్రామాలకు వెళ్ళి బాధితుల కుటుంబాలను పరామర్శిస్తానని తెలిపారు. కాగా జైలులో బాధితులను కలిసినవారిలో వరవరరావుతోపాటు ఇన్సాఫ్ దళితలిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మార్వాడి సుదర్శన్‌లున్నారు.

'స్మార్ట్‌సిటీ'కి తొలి అడుగు

కరీంనగర్ టౌన్: కరీంనగర్ స్మార్ట్‌సిటీకి తొలి అడుగు పడింది. సరిగ్గా అయిదు వారాల క్రితం కరీంనగర్‌ను స్మార్ట్‌సిటీగా ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సొగసులు దిద్దేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్‌సిటీ నిర్వహణకు ప్రత్యేక సంస్థ (ఎస్‌పీవీ)ని ఏర్పాటు చేస్తూ సోమవారం జీవో నెంబర్ 201/31.7.2017ను విడుదల చేసింది. ఈ జీవో ప్రకారంగా కరీంనగర్ ఇక స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ లిమిటెడ్‌గా మారిపోనుంది. కంపెనీ ఆక్టు ప్రకారంగా స్మార్ట్‌సిటీగా మార్చేందుకు ఏడుగురు సభ్యులతో కూడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్లను ప్రభుత్వం నియమించింది.

రాష్ట్ర మున్సిపల్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్, జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, సీడీఎంఎ శ్రీదేవి, ఇంజనీర్ ఇన్ చీఫ్, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డీటీసీపీ) డైరెక్టర్లుగా వ్యవ హరించే ఈ బృందానికి కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ శశాంకను మేనేజింగ్ డైరెక్టర్‌గా నిమించారు. అలాగే తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, కరీంనగర్ పోలీసు కమిషనర్, జిల్లా జాయింట్ కలెక్టర్, శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ (సుడా) వైస్ చైర్మన్, కేంద్ర ప్రభుత్వం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ నుంచి ఒకరిని నామినేట్ చేస్తూ వీరందరిని కూడా డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించనుంది. అంతేకాకుండా వీరిలో మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ, సీడీఎంఎ, జిల్లా కలెక్టర్, మేయర్, కమిషనర్‌లను షేర్‌హోల్డర్‌గా వ్యవహరిస్తారు.

ఈ బోర్డు ఆఫ్ డైరెక్టర్లకు అడ్వయిజింగ్ కమిటీని కూడా ప్రభుత్వం నియమించింది. జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగరపాలక సంస్థ ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా కొనసాగుతున్న ఎమ్మెల్సీని, మేయర్, నగరపాలక సంస్థ కమిషనర్, పబ్లిక్ హెల్త్ ఈఈ, నగరపాలక సంస్థ ఈఈలను అడ్వయిజింగ్ కమిటీ డైరెక్టర్లుగా నియమించారు. ఈ కమిటీలన్నిటిని బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఎండీగా వ్యవహరించే నగరపాలక సంస్థ కమిషనర్ కె.శశాంక సంప్రదిస్తూ స్మార్ట్‌సిటీ కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్ళాల్సి ఉంటుంది. ముందుగా కంపెనీల రిజిస్ట్రేషన్ల యాక్టు 2013 ప్రకారంగా ముందుగా నగరపాలక సంస్థ కరీంనగర్‌ను కరీంనగర్ స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ లిమిటెడ్‌గా రిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉంటుంది. బోర్డు డైరెక్టర్లు, అడ్వయిజరీ కమిటీ, షేర్‌హోల్డర్లు స్పెషల్ పర్పస్ వెహికిల్ (ఎస్‌పీవీ)గా స్మార్ట్‌సిటీ విధులు, నిధులు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తొలిజాబితాలోనే వరంగల్ మహానగరానికి స్మార్ట్‌సిటీగా స్థానంలభించినప్పటికి ఇటీవలనే ఎస్‌పీవీ ఏర్పడింది. పనులు ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్నాయి.

స్మార్ట్‌సిటీగా ప్రకటించకముందే ఎస్‌పీవీ కోసం లేఖ

కరీంనగర్‌ను స్మా ర్ట్‌సిటీగా ప్రకటించకముందే కేంద్ర ప్రభుత్వానికి ఎస్‌పీవీ కోసం లేఖ రాశారు. 2017 జూన్ 23న స్మార్ట్‌సిటీగా ఎంపికైన తర్వాత మరోసారి లేఖరాసి, ఎంపీ, ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్, కమిషనర్ వెంటపడి కేంద్ర ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపించడంతో ఐదువారాలకే కరీంనగర్ స్మార్ట్‌సిటీకి తొలి అడుగు పడింది. దీనితో ఇక కరీంనగర్ కార్పొరేషన్‌తోపాటు స్మార్ట్‌సిటీ కంపెనీ లిమిటెడ్ కార్యాలయం కూడా ఏర్పాటు కానుంది. ప్రస్తుతం నగరపాలక సంస్థలోనే ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవాలని జీవోలో స్పష్టంగా పేర్కొంది. స్మార్ట్‌సిటీకి సీఈవోను నియమిస్తారో లేక బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఎండీగా నియమితులైన కమిషనర్ కె.శశాంక ఐఎఎస్ అధికారి కావడంతో ఆయనకే సీఈవో బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నట్లు చర్చజరుగుతున్నది.

ఏర్పాటు కానున్న 'సుడా' కార్యాలయం

ఇటీవలనే ప్రభుత్వం శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ (సుడా)ను కూడా ప్రకటించడంతో సుడా కార్యాలయం కూడా ఏర్పాటు కానుంది. ఇలా నగరపాలక సంస్థ పరిధిలో స్మార్ట్‌సిటీ, సుడా, కార్పొరేషన్ సేవలను వేర్వేరు విభాగాల ద్వారా అందించేందుకు ఉద్యోగులను కూడా నియమిస్తారు. ఇప్పటికే కేంద్ర ప్రభు త్వానికి సమర్పించిన స్మార్ట్‌సిటీకి 1800 కోట్లతో రూపొందించిన ప్రతిపాదనల (డీపీఆర్)ను కూడా సవరించి, ప్రాధాన్యతా క్రమంలో పనులనుచేపట్టే విధంగా తిరిగి డిటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసేందుకు ప్రత్యేక కన్‌సల్‌టెన్సీని ముందుకు నియమిస్తారు. ఆ తర్వాత స్మార్ట్‌సిటీకి ఎంపిక చేసిన ప్రాంతంలో ప్రాధాన్యత క్రమంలో డీపీఆర్ ప్రకారంగా పనులు చేపడతారు. మొత్తంగా కరీంనగర్‌కు స్మార్ట్‌సిటీ సొగసులు త్వరలోనే వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఓవైపు నగర సుందీరకరణలో భాగంగా రోడ్ల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధి జరుగుతుండగా, మరోవైపు 506 కోట్లతో మానేరు రివర్‌ఫ్రంట్‌కు, దక్షిణభారత దేశంలోనే మొదటి హాంగింగ్ బ్రిడ్జి నిర్మాణం తదితర పనులపై ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని కరీంనగర్‌ను పర్యాటకంగానే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చేస్తున్న కృషికి స్మార్ట్‌సిటీ ఎంతగానో దోహదపడనుంది. ఈ పనులన్ని ఐదేళ్ళలో పూర్తయితే ఉత్తర తెలంగాణాకు కేంద్ర బిందువుగా ఇప్పటికే పేరు తెచ్చుకున్న కరీంనగర్ దేశంలోని 100 ఆకర్షణీయ నగరాల జాబితాలో ఒకటిగా స్థానం సంపాదించుకోనుంది.

బాధితుల పక్షాన న్యాయ పోరాటం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె లక్ష్మణ్



పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న నాయకులు

కరీంనగర్ అర్బన్ : నేరెళ్ళ ఘటనలో పోలీసుల చిత్రహింసలు, తప్పుడు కేసులకు గురైన బాధితులకు న్యాయం జరిగే దాక బీజేపీ పక్షాన రాజకీయ, న్యాయపోరాటం చేస్తామని బీజేసీ రాష్ట్ర అధ్యక్షుడు కె లక్ష్మణ్ అన్నారు. కరీంనగర్ జైలులో ఉన్న నేరెళ్ళ ఘటన బాధితులను లక్ష్మణ్‌తోపాటు బీజేపీ నాయకులు డాక్టర్ ఎడవెల్లి విజయేందర్‌రెడ్డి, పివి సుభాష్‌లు మంగళవారం పరామర్శించారు. అనంతరం కె లక్ష్మ విలేకరులతో మాట్లాడుతూ నేరెళ్ళ బాధితులకు న్యాయం జరగాలని బీజేపీ మొదటి నుంచి పోరాడుతున్నదని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే బాధిత కుటుంబాలతో కలిసి మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని, హైకోర్టుకు కూడా వెళ్ళామన్నారు. సంఘటన జరిగిన రెండు రోజుల తరువాత పోలీసులు అర్ధరాత్రి 8 మందిని అదుపులోకి తీసుకుని కరెంట్ షాక్, థర్డ్‌డిగ్రీలు ప్రయోగించి చిత్రహింసలకు గురి చేశారని ఆరోపించారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందన్నారు. సిఎం బేషజాలకు పోకుండా పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేనట్లయితె పోరాటం మరింత ఉధృతం చేస్తామన్నారు. ఎస్సీ కమిషన్ తుది నివేదిక కోసం ఎదురుచూస్తున్నామని, నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని లక్ష్మణ్ తెలిపారు. అమాయకులపైకేసులను ఎత్తివేయాలని, బాధితులకు కార్పొరేట్ వైద్యం, పరిహారాన్ని అందించాలని, ఘటనకు బాధ్యులైన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

ముగ్గురికి అనుమతి

కరీంనగర్ జిల్లా జైలులో ఉన్న నేరెళ్ళ ఘటనకు సంబంధించిన బాధితులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షడు, ఎమ్మెల్యే కె లక్ష్మణ్‌పరామర్శించారు. ఆయనతో పాటు రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ విజయేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పివి సుభాష్‌లకు ములాఖత్‌ఖు జైలు సూపరిటెండెంట్ అవకాశమిచ్చారు.

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న టీఆర్ఎస్

సుభాష్‌నగర్: టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ ఆరోపించారు. కేంద్రంలోని మోదీ సర్కార్ దేశంలోని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. కరీంనగర్‌లోని ఆర్ అండ్‌బి అతిథిగృహంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అసంఘటిత రంగాల్లోని కార్మిక చట్టాలు, కనీస వేతనం అమలు చేయడం లేదని విమర్శించారు. సింగరేణిలోని 25 వేల మంది కాంట్రాక్టుఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,. వారసత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి సరైన విధానం పాటిం చకుండా కోర్టు కేసు వరకు వెళ్లేలా చేసిందని ఆరో పించారు. సింగ రేణిలో రాష్ట్ర ప్రభుత్వానికి 51 శాతం వాటా ఉండి స్వంత నిర్ణయాలు తీసుకునే అధికారం ఉన్నప్పటికి ఆ దిశగా చర్యలు చేపట్ట లేదని అన్నారు. మోదీ ప్రభుత్వం కార్మికుల సం క్షేమం కోసం, కార్మికుల వేతనాలను 42 శాతం పెంచి పక్షపాతిగా నిలి చిందన్నారు. అయితే టీఆర్ఎస్ ప్రభుత్వం దాని ఊసెత్తకుండా కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. మైన్స్ కార్మికుల జీవన స్థితిగతులపై హై పవర్ కమిటీ చేసిన సిఫార్సులను ఇంత వర కు అమలు చేయలేదన్నారు. తమ ప్రభుత్వం వస్తే ఓపెన్ కాస్ట్ విధానానికి స్వస్తి పలుకుతామని చెప్పి ఇప్పుడు ఓపెన్ కాస్ట్ విధానానికే మద్దతు పలు కుతుందన్నారు. సింగరేణి కార్మికులకు బోనస్, కార్మి కులతోపాటు కుటుంబ సభ్యులకు మెడికల్ బెని ఫిట్స్ అమలు చేయాలని, సెలవు దినాల్లో పని చేసి న వారికి రెట్టింపు వేతనాలు ఇవ్వాలని కోరుతూ తన ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి గోయల్‌ను కలి సినట్లు తెలిపారు. దీనిపై ఆయన స్పందించి సిం గరేణి సీఎండీ శ్రీధర్‌తో తమ సమక్షంలోనే మా ట్లాడారని ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కానీ అది ఇంత వరకు అమలు చేయ డం లేదన్నారు.

భారీ ఎత్తున విమోచన దినం

టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినాన్ని నిర్వహించకుండా మజ్లిస్‌కు తలొగ్గి విస్మరించారని, ఎంఐఎం ఏజెండాను అమలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న విమోచన దినాన్ని భారీ ఎత్తున నిర్వ హిస్తామని తెలిపారు.

నేరెళ్ల ఘటన బాధితులకు బెయిల్ మంజూరు

నేడు జైలు నుంచి విడుదల

కరీంనగర్ క్రైం/లీగల్/సిరిసిల్ల: ఇసుక లారీలను దహనం చేశారనే కేసులో పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఎనిమిది మందికి మంగళవారం కరీంనగర్ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో వారు బుధవారం జైలు నుంచి విడుదల కానున్నారు.

జూలై 2న జిల్లెల్ల వద్ద ఇసుక లారీ ఢీకొని ఎరుకల భూమయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. దీంతో ఆగ్రహించిన ఆయన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ఆరు ఇసుక లారీలను దహనం చేసి మరి కొన్నింటిని ధ్వంసం చేశారు. ఈ ఘటనలో పోలీసులు కొందరిని బాధ్యులుగా గుర్తించి కేసులు నమోదు చేశారు. అందులో ఎనిమిది మందిని జూలై 4న అదుపులోకి తీసుకొని రహస్య ప్రాంతంలో విచారణ చేపట్టి 9న కోర్టులో హాజరుపర్చారు. అదేరోజు కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. అయితే తీవ్ర గాయాలున్న కారణంగా జైలు సూపరింటెండెంట్ ఎన్ శివకుమార్‌గౌడ్ ఆ ఎనిమిది మందిని రిమాండ్‌కు తీసుకోవడానికి నిరాకరించారు. దీంతో సిరిసిల్ల పోలీసులు వారిని ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షల అనంతరం కోర్టు ద్వారా మళ్లీ జైలుకు తరలించారు. అనంతరం బాధితులు పసుల ఈశ్వర్, చీకోటి శ్రీనివాస్, చెప్యాల బాలరాజు, బోల హరీశ్, గంధం గోపాల్, బాణయ్య, గణేశ్, బత్తుల మహేశ్‌లను చికిత్స కోసం జైలు సూపరింటెండెంట్ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు బాధితులను పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు వారాలపాటు చికిత్స అనంతరం జైలుకు తరలించారు. ఈ ఘటనపై పలు పార్టీలు ఆందోళనలు చేపట్టాయి. కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్, దళిత సంఘాలు, ప్రజా సంఘాల నేతలు, విరసం నేత వరవరరావు బాధితులను పరామర్శించి పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేశారు. కాగా బాధితుల తరపున బెయిల్ కోసం దరఖాస్తు చేయగా మంగళవారం షరతులతో కూడిన బెయిల్ కరీంనగర్ కోర్టు మంజూరు చేసింది. ఒక్కొక్క వ్యక్తి రూ.10 వేల వంతున ఇద్దరి పూచీకత్తును సమర్పించాలని, నెల రోజులపాటు వేములవాడలో ఉండాలని, వేములవాడ వదిలి ఎక్కడికి వెళ్లరాదని, వారంలో రెండు రోజులు బుధ, ఆదివారాల్లో స్థానిక పోలీసు ఠాణాలో హాజరుకావాలని, అత్యవసర పరిస్థితుల్లో వేములవాడ నుంచి పోయేందుకు కోర్టు అనుమతి పొందాలని షరతులను విధించింది. ఈ మేరకు కరీంనగర్ కోర్టు బెయిల్ ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం రాత్రి వరకు బెయిల్ మంజూరి కాపీలు జైలుకు అందకపోవడంతో వారిని బుధవారం విడుదల చేయనున్నారు. కరీంనగర్ కోర్టు ఇచ్చిన బెయిల్ మంజూరు పత్రాలు సిరిసిల్ల కోర్టుకు అందిన తర్వాత పూచీకత్తును సమర్పించిన తర్వాత ఆ పత్రాలు కరీంనగర్ జైలుకు అందితేనే విడుదల అవుతారు. ఈ ప్రక్రియ అంతా ముగిసే సరికి బుధవారం సాయంత్రం కావచ్చని అధికారులు తెలిపారు. కాగా నేరెళ్ల, రాంచంద్రాపూర్, జిల్లెల్ల గ్రామాలకు చెందిన బాధితులకు కోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ప్రమాదవశాత్తు ఒరిస్సా కూలీ మృతి

మంథని (రామగిరి): రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మంగళవారం బోర్ వేస్తున్న క్రమంలో జరిగిన ప్రమాదంలో ఒరిస్సాకు చెందిన ఉమాగౌడ్(31) అనే కూలీ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బోరు వేస్తుండగా మిషన్ ఆపరేటర్ రామకాంతుల రాజశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి అజాగ్రత్తగా డ్రిల్‌ను స్పీడ్‌గా పైకి ఎత్తడంతో అక్కడే పని చేస్తున్న ఉమాగౌడ్ ఛాతీపై బరువు గల పైప్ రాడ్ పడటంతో కింద పడిపోయాడు. దీంతో తోటి కూలీలు హుటాహుటిన పెద్దపల్లి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోలో నుంచి కిందపడి వృద్ధురాలి మృతి

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన వెంకటమ్మ (60) అనే వృద్ధురాలు వంకాయగూడెం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వెంకటమ్మ కరీంనగర్ నుంచి మొలంగూర్‌కు ఆటోలో వస్తుండగా ఆటోలో నుంచి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంకటమ్మను హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఏటీఎం మోసం...

● రూ.50 వేలు డ్రా

కరీంనగర్ క్రైం: కరీంనగర్ మంకమ్మతోటకు చెందిన ములుగూరు రాములు అనే రిటైర్డ్ ఉద్యోగి ఏటీఎం కార్డును మార్చిన గుర్తు తెలియని వ్యక్తి అతని ఖాతాలోని రూ.50 వేలు డ్రా చేశాడు. ఈ మేరకు గుర్తు తెలియని వ్యక్తిపై కరీంనగర్ రెండో ఠాణా పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. రాములు మంగళవారం తన ఏటీఎం కార్డును తీసుకుని మంకమ్మతోటలోని ఎస్‌బీహెచ్ ఏటీఎంకు వెళ్లాడు. అక్కడ గుర్తు తెలియని వ్యక్తి ఏటీఎంలో నుంచి డబ్బులు డ్రా చేస్తున్నట్లు నటించాడు. దీనిని గమనించని రాములు తన ఏటీఎం కార్డుతో జీతం డబ్బులు డ్రా చేయటానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న ఆ వ్యక్తి తను సహాయం చేస్తున్నట్లు నటించి రాములు కార్డును తారుమారు చేశాడు. ఇది గమనించని రాములు ఏటీఎంలో డబ్బులు రాలేదని భావించి ఇంటికి వెళ్లిపోయాడు. కొంతసేపటి తరువాత అనుమానంతో ఖాతాను పరిశీలించగా రూ.50 వేలు డ్రా అయినట్లు గుర్తించి లబోదిబోమన్నాడు. దీంతో రాములు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ టి మహేష్‌గౌడ్ తెలిపారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరి ఆత్మహత్య

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మద్యానికి బానిసైన సింగరేణి కార్మికుడు గోదావరిఖని అడ్డగుంటపల్లిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రామగిరి మండలంలోని రత్నాపూర్ శివరాంనగర్‌లో పేపర్‌బాయ్‌గా పని చేసే ఓ బాలుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.



శంకరయ్య మృతదేహం



నిరీక్షన్ మృతదేహం

కోల్‌సిటీ: గోదావరిఖని అడ్డగుంటపల్లిలో నివాసముండే నాంపల్లి శంకరయ్య(55) సోమవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. ఆర్‌జీ-1 పరిధిలోని జీడీకే 2 ఇంక్లైన్‌లో పనిచేసే శంకరయ్య గత కొంత కాలంగా మద్యానికి బానిస కావడంతో పక్షవాతం వచ్చింది. విధులకు వెళ్లకపోవడంతో సింగరేణి నోటీసు పంపింది. ఈ మధ్యకాలంలో శంకరయ్య మానసిక పరిస్థితి బాగా లేక భార్య గంగమ్మను బండలతో కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతుండడంతో ఆమె హైదరాబాద్‌లో ఉన్న తన కొడుకు వద్దకు రెండు నెలల క్రితం వెళ్లింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న శంకరయ్య మనోవేదనతో రాత్రి ఇంటిపై ఉన్న సిమెంట్ పిల్లర్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన చుట్టు పక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. వన్‌టౌన్ ఎస్ఐ దైవయ్య, ఏఎస్ఐ శారద ఘటన స్థలానికి చేరుకుని శంకరయ్య భార్య నుంచి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

శివరాంనగర్‌లో బాలుడి..

మంథని(రామగిరి): రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి శివరాంనగర్‌లో చిప్పకుర్తి నిరీక్షన్(14) అనే బాలుడు ఇంట్లో మంగళవారం తెల్లవారుజామున ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ శంకర్‌యాదవ్ తెలిపారు. నిరీక్షన్ పేపర్ బాయ్‌గా పని చేస్తున్నాడని, అతని వద్ద ఉన్న డబ్బుల కోసం ఏజెంట్ రాజు వేధించడంతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి తల్లి స్వరూప ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తూకంలో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

● కిలో బాటు.. తూకం 700గ్రాములు

జమ్మికుంట: తూకంలో మోసం చేస్తూ పోలీసులకు చిక్కాడు ఓ వ్యక్తి. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ సీఐ పింగిలి ప్రశాంత్‌రెడ్డి వివరాలను వెల్లడించారు.

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మౌటం పూర్ణచందర్ అనే వ్యక్తి ఆటో ట్రాలీలో దానిమ్మకాయలు అమ్ముతూ ఉంటాడు. రోజులాగే కిలో రూ.50లు అంటూ విక్రయిస్తున్నాడు. తూకంపై అనుమానం వచ్చిన వినియోగదారులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు కిలో బాటును మరో చోట తూకం వేసి చూడగా, 700 గ్రాములు చూపించడంతో వెంటనే అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తూకంలో ఎవరైన మోసానికి పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.



పూర్ణచందర్ అరెస్ట్‌ను చూపిస్తున్న సీఐ ప్రశాంత్‌రెడ్డి

బంధువులను చూడడానికి ఆసుపత్రికి వెళ్లి ఒకరి మృతి

కరీంనగర్ క్రైం: కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో బంధువులను చూడటానికి వెళ్లిన చెల్లోజు మురళీకృష్ణ(35) ఒక్కసారిగా అనారోగ్యానికి గురై మృతి చెందాడని కరీంనగర్ రెండో ఠాణా పోలీసులు తెలిపారు. మూర్ఛ లేదా గుండెపోటుతో మృతి చెంది ఉంటాడని మృతుడి భార్య చెల్లోజు రమ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

గల్ఫ్ నుంచి స్వగ్రామానికి చేరిన మృతదేహం



శవ పేటిక వద్ద రోదిస్తున్న బంధువులు

గంభీరావుపేట: మండలంలోని నాగంపేట తండాకు చెందిన భూక్య శంకర్ మృతదేహం గల్ఫ్ నుంచి మంగళవారం స్వగ్రామానికి చేరుకుంది. శంకర్ మస్కట్‌లో జూలై 5న గుండెపోటుతో మృతి చెందాడు. 26 రోజులకు గల్ఫ్ నుంచి స్వగ్రామమైన నాగంపేటకు మృతదేహం చేరింది. రెండేళ్ల క్రితం కంపెనీ వీసాపై రూ.2 లక్షలు అప్పు చేసి శంకర్ గల్ఫ్ వెళ్లాడు. కంపెనీలో చాలీచాలనీ జీతం ఉండడంతో ఏడాది కిందటే శంకర్ కంపెనీ విడిచి బయట పనిచేస్తున్నాడు. గల్ఫ్‌లో పని సరిగా లేక ఇక్కడ చేసిన అప్పులకు వడ్డీ పెరిగిపోవడంతో శంకర్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడు. ఉన్నట్టుండి ఛాతీలో నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లే లోపు మృతి చెందాడు. మంత్రి కేటీఆర్ చొరవ తీసుకొని గల్ఫ్ దేశ ప్రతినిధితో మాట్లాడి మృతదేహాన్ని తొందరగా తెప్పించడానికి కృషి చేశారు. మృతుడికి భార్య లలిత, కూతురు సంజన, కొడుకు తిరుపతి ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

చొప్పదండిలో గంజాయి పట్టివేత



అరెస్టు చూపుతున్న సీఐ రమేశ్

చొప్పదండి: చొప్పదండి మండల కేంద్రంలో గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. కరీంనగర్ అశోక్‌నగర్‌కు చెందిన సయ్యద్ చాంద్(25) మంగళవారం స్కూటర్ (ఏపీ15డి3240)పై చొప్పదండి వైపు వస్తుండగా గుమ్లాపూర్ క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు తనిఖీ చేయగా అరకిలో గంజాయి లభించింది. గంజాయిని స్వాధీనం చేసుకొని చాంద్‌ను అరెస్టు చేసినట్లు సీఐ రమేశ్ తెలిపారు. తహసీల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బందిని అభినందించారు. వారికి రివార్డులు అందజేయనున్నట్లు సీఐ తెలిపారు. కొత్తగూడెం జిల్లా నుంచి తక్కువ ధరకు చాంద్ గంజాయి కొనుగోలు చేసి ఈ ప్రాంతంలో విక్రయిస్తున్నాడని సీఐ తెలిపారు.

అత్యాచార యత్నం. నిందితుడి అరెస్టు

మల్లాపూర్: మూడు రోజుల క్రితం ఓ బాలికపై అత్యాచార యత్నం చేసిన దాసరి పృథ్వీరాజ్ (19) అనే యువకుడిని మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. మొగిలిపేటలో బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారయత్నం చేసినట్లు తెలిపారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు.

విదేశాలకు పంపిస్తానని మోసం

● కేసు నమోదు

కరీంనగర్ క్రైం: విదేశాలకు పంపిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసిన కేసులో కరీంనగర్‌లోని కశ్మీర్‌గడ్డకు చెందిన ఖజాజలాలొద్దీన్, అజ్మత్‌పురకు చెందిన షేక్ బురాన్‌లపై చీటింగ్ కేసు నమోదు చేశామని కరీంనగర్ రెండవ ఠాణా సీఐ టి మహేష్‌గౌడ్ తెలిపారు. అజ్మత్‌పురకు చెందిన మోయినొద్దీన్‌తో పాటు మరో ఇద్దరి వద్ద రూ.2.20 లక్షలు తీసుకుని మారిషస్‌కు పంపిస్తామని నమ్మబలికాడు. నెలలు గడుస్తున్నా విదేశాలకు పంపించకుండా ఇచ్చిన డబ్బులు తిరిగి చెల్లించక పోవడంతో వారు మోసం చేశారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తాం

● అర్‌అండ్‌బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ● మానేరుపై వంతెన నిర్మాణ పనులకు ఆర్థిక మంత్రి ఈటలతో కలిసి శంకుస్థాపన

ముత్తారం: తమది మాటల ప్రభుత్వం కాదని, ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తామని ఖమ్మంపల్లి, ఓడేడ్‌ల వద్ద మానేరు నదిపై నిర్మించనున్న వంతెనలే అందుకు నిరద్శమని అర్‌అండ్‌బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. మండలంలోని ఖమ్మంపల్లి సమీపంలోని మానేరు నదిపై రూ.50 కోట్లతో నిర్మించనున్న వంతెన నిర్మాణ పనులకు ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్‌తో కలిసి తుమ్మల నాగేశ్వర్‌రావు మంగళవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మానేరు నదిపై రెండు వంతెనలు నిర్మించడానికి తెలంగాణ ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేసిందని అర్‌అండ్‌బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. ఈటల ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాకు తమ శాఖ నుంచి రూ.283 కోట్లను అభివృద్ధి పనుల కోసం మంజూరు చేశామని తెలిపారు. గత ప్రభుత్వాలు జీవోలు మాత్రమే ఇచ్చాయని, మంజూరైన నిధులను కూడా ఖర్చు చేయలేని దుస్థితిలో పాలించాయన్నారు. ఆరు సాగునీటి ప్రాజెక్టులకు ఫారెస్టు క్లియరెన్స్ తెచ్చిన ఘనత, ఉగాది నాటికి ఇంటింటికి తాగునీటిని సరఫరా చేసే ప్రక్రియ టీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తమ ప్రభుత్వాన్ని అబాసు పాలు చేసేందుకే చిన్న సంఘటనకు కూడా ఢిల్లీ నుంచి నాయకులను రప్పించి రాద్ధాంతం చేస్తున్నారని తెలిపారు.



మాట్లాడుతున్న మంత్రి తమ్ముల నాగేశ్వర్‌రావు

ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ నిజాం కాలం నుంచి నేటి వరకు మంథని నియోజకవర్గంలో నదులు, వాగులు దాటేందుకు ప్రజలు అనేక ఇబ్బందులు పడే వారన్నారు. 57ఏళ్ల పాలనలో గత ప్రభుత్వాలు మానేరునదిపై రెండు వంతెనలు నిర్మిస్తే, మూడు సంవత్సరాల్లోనే తమ ప్రభుత్వం మూడు వంతెనలు మంజూరు చేసిందన్నారు. ఖమ్మంపల్లి, ఓడేడ్‌ల వద్ద వంతెనల నిర్మాణంతో భూపాలపల్లి, వరంగల్ వెళ్లేందుకు ప్రజలకు రవాణా భారం తగ్గుతుందని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడు తోందని ప్రభుత్వ సలహాదారుడు వివేక్ తెలిపారు. ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ గత ఏడాది ఓడేడ్ వద్ద మానేరుపై వంతెననిర్మాణ పనులు ప్రారంభించినప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సం వత్సరం గడువుకు వారం ముందే ఖమ్మంపల్లిలో మానేరుపై వంతెన నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ముత్తారం, మల్హర్ మండలాలు అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. మూడేళ్ల పాలనలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం మానేరుపై రెండు వంతెనలు మంజూరు చేసిందన్నారు. మానేరు నదిపై రెండు చెక్ డ్యాంల మంజూరుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టుతో రెండేళ్లలో ఉత్తర తెలంగాణ కోన సీమను తలపించబోతుందన్నారు. ఐకేపీ మండల సమాఖ్యకు మంజూరైన రూ.1.20 కోట్ల చెక్కును పంపిణీ చేశారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, ఐసీడీఎస్ ఆర్గనైజర్ విజయారెడ్డి, ఎంపీపీలు అత్తె చంద్రమౌళి, ఏగోళపు కమలశంకర్‌గౌడ్, జెడ్పీటీసీలు మూల సరోజనపురుషోత్తంరెడ్డి, మందల రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు ఎక్కేటి అనంతరెడ్డి, గుజ్జుల రాజిరెడ్డి, ఏఎంసీ చెర్మన్ మంజుల, కిరణ్, సర్పంచ్‌లు తీర్థాల లక్ష్మయ్య, చెలుకల అశోక్, ఇల్లెందుల అశోక్, శంకెసి రవీందర్, ఎంపీటీసీ బండారి సుధాకర్, శ్రీమల్ల ఆహాల్య, నాయకులు పోతిపెద్ది కిషన్‌రెడ్డి, పూదరి సత్యనారాయణ, ఏగోళపు శంకర్‌గౌడ్, రొడ్డ శ్రీనివాస్, బేతు కుమార్, మేడగోని సతీష్ పాల్గొన్నారు.

రూ. 7 కోట్లతో సింథటిక్ ట్రాక్

● జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు

● ఎంపీ వినోద్‌కుమార్

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో క్రీడాకారుల సౌకర్యార్థం సింథటిక్ ట్రాక్ ఏర్పాటు కోసం రూ.7 కోట్లు మంజూరయినట్లు ఎంపీ వినోద్‌కుమార్ తెలిపారు. తెలంగాణలోనే కరీంనగర్ ముఖ్య పట్టణమైనందున జిల్లా కేంద్రంలో సింథటిక్ ట్రాక్‌ను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ద్వారా కేంద్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి విజయ్‌గోయల్‌ని కలిసి కోరారు. దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఖేలో ఇండియా పథకం కింద రూ. 7 కోట్లు మంజూరు చేశారు. ఈ ట్రాక్‌ను జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలోని ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నారు. దీంతో ప్రాంతీయ పాఠశాలలో శిక్షణ పొందుతున్న రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 250 మంది బాల బాలికలతో పాటు జిల్లాలోని క్రీడాకారులకు ఈ ట్రాక్ ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఈ ట్రాక్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను అతి తక్కువ కాలంలో తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడానికి కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ డి దినకర్‌బాబులకు, సిబ్బంది అశోక్‌కుమార్, డీడీ రమణ, రవీందర్ తదితరులు సహకారమందించారు. కరీంనగర్‌కు మంజూరైన సింథిటిక్ ట్రాక్ రాష్ట్రంలోనే మూడోది. ఈ ట్రాక్ ఏర్పాటు వల్ల కరీంనగర్ జిల్లా క్రీడాకారులకే కాకుండా ఉత్తర తెలంగాణ అథ్లెటిక్ క్రీడాకారులకు వరప్రదాయని కానున్నది. అంతర్జాతీయ ప్రమాణాలతో ట్రాక్ ఏర్పాటు చేయడంతో జిల్లాస్థాయి క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలతో పాటు ఒలంపిక్ మెడల్స్ సాధించే అవకాశం కలుగుతుంది. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల నిర్వహణకు సైతం వేదికగా కరీంనగర్ నిలువనున్నది. ట్రాక్ నిర్మాణానికి రూ. 7 కోట్లు మంజూరు చేయించిన కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్‌కు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతి, నందెల్లి మహిపాల్, సభ్యులు, కృతజ్ఞతలు తెలిపారు.

జగిత్యాల నుంచి షిర్డీ వరకు ప్రత్యేక రైలు

● రైల్వే మంత్రికి విన్నవించిన నిజామాబాద్ ఎంపీ కవిత

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: జగిత్యాల నుంచి షిర్డీకి రైల్వే సర్వీస్‌ను పొడిగించాలని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, రైల్వే శాఖ మంత్రి సురేష్ ప్రభును కలిసి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయతో కలిసి ఆమె రైల్వే శాఖ మంత్రిని కలిశారు. జగిత్యాల జిల్లా కేంద్రమైనందున రైల్వే సర్వీస్‌ను పెంచి దేశవ్యాప్తంగా కనెక్టివిటీని పెంచాలని కోరారు. జగిత్యాల వరకు తిరుపతి, లోకమాన్య సర్వీస్‌ను పొడగించాలని, వరంగల్-షిర్డీ మధ్య కొత్త సర్వీస్‌ను ఆరంభించాలన్నారు. ప్రస్తుతం కరీంనగర్ నుంచి తిరుపతి పుణ్యక్షేత్రం వరకు వారానికి ఒక్క రోజే రైల్వే లైన్ ఉందని, దాన్ని వారంలో ఐదు రోజులకు పెంచాలని గతంలో ఎంపీ వినోద్ కుమార్ విన్నవించారని గుర్తు చేశారు. కరీంనగర్-తిరుపతి సర్వీస్‌ను జగిత్యాల వరకు పొడిగిస్తే జగిత్యాలతోపాటు నిర్మల్, ఆసిఫాబాద్ ప్రజలకు కూడా ఉపయోగపడుతుందన్నారు. విజయవాడ, కాజీపేట కూడళ్లతో కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. ప్రస్తుతం ముంబాయి నుంచి నిజామాబాద్ వరకు లోకమాన్య సర్వీస్ నడుస్తోందని, దాన్ని కరీంనగర్ వరకు పొడగించాలని కోరారు. ముంబాయి-నిజామాబాద్-మెట్‌పల్లి-కోరుట్ల-జగిత్యాల-కరీంనగర్ వరకు పొడగిస్తే ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. మొదటి నుంచి జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు ముంబాయితో



రైల్వే శాఖ మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎంపీ కవిత

మంచి సంబంధాలు ఉన్నాయని తెలిపారు. జగిత్యాలను ఇతర జిల్లాలతో అనుసంధానం చేస్తే 9 పుణ్యక్షేత్రాలకు ఇక్కడి ప్రజలు రైలు మార్గం ద్వారా వెళ్లే వెసులుబాటు ఉంటుందన్నారు. జగిత్యాల రైల్వే స్టేషన్‌లో సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డుకు రైల్వే గేట్లు అడ్డంగా ఉన్నాయని, గత పాలకుల తప్పిదం వల్ల ఇది జరిగిందని చెప్పారు. ఆ ప్రాంతంలో ఓవర్ బ్రిడ్జి నిర్మించి రోడ్డును ఉపయోగంలోకి తేవాలని కోరారు. జగిత్యాల నుంచి మేడిపల్లి, ఇబ్రహీంపట్నంలో ప్రత్యేక రైల్వే స్టేషన్‌లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.

పోలీసుల వేధింపులు భరించలేకే ఆత్మహత్యాయత్నం

● సివిల్ మ్యాటర్‌లో పోలీసుల అత్యుత్సాహం ● పౌర హక్కుల సంఘం నాయకుల వెల్లడి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: పోలీసుల వేధింపులు భరించలేకనే జగిత్యాలలోని జంబిగద్దె ప్రాంతానికి చెందిన భైరి రాజేశ్వరి అనే వితంతువు సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు నిజ నిర్ధారణలో వెల్లడయిందని పౌర హక్కుల సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఏనుగు మల్లారెడ్డి, కోశాధికారి చుక్క గంగారెడ్డి, కార్యవర్గ సభ్యుడు వేల్పుల బాలయ్య మంగళవారం తెలిపారు. వారు మాట్లాడుతూ బాధితురాలు తనకు జరిగిన అన్యాయం గూర్చి మొదట ఎస్పీ అనంతశర్మకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిందన్నారు. నిందితులతో చేతులు కలిపిన పోలీసులు రెండు రోజుల తర్వాత భైరి రాజేశ్వరి, ఆమె కుటుంబ సభ్యులు, బంధువులపై తప్పుడు కేసు పెట్టి వేధించారని ఆరోపించారు. తాము చెప్పినట్లు విని ఆస్తిని వదులుకోకుంటే పీడీయాక్ట్ నమోదు చేస్తామని జగిత్యాల పోలీసులు, బాధితులను వేధించినట్లు తమ నిజ నిర్ధారణలో తేలినట్లు వివరించారు. భైరి రాజేశ్వరి భర్త చనిపోక ముందు ఇంటిని తాకట్టుపెట్టి అప్పు తీసున్నారు. ఆ అప్పు కింద ఇంటిని కబ్జా చేయాలని చూస్తున్న నిందితులకు పోలీసులు సహకరిస్తూ సివిల్ మ్యాటర్లలో అత్యుత్సాహం చూపిస్తున్నారని తెలిపారు. బాధితులను హింసించిన పోలీసులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్మాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

దేశవ్యాప్తంగా ఒకే విధానం

రూ.1900 కోట్లతో సహకార సంఘాల కంప్యూటరీకరణ

నాబార్డు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమలోర్‌పావనాథన్



సమావేశంలో మాట్లాడుతున్న నాబార్డు డీఎండీ అమలోర్‌పావనాథన్

కరీంనగర్ టౌన్: దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఒకే విధానాన్ని అమలు చేసి సహకార వ్యవస్థ బలోపేతానికి జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డు) పలు చర్యలు తీసుకుంటుందని నాబార్డు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమలోర్ పావనాథన్ చెప్పారు. మంగళవారం ఆయన కేడీసీసీబీ చైర్మన్, టీస్కా బ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావుతో కలిసి మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించి, అందులో అమ లు చేస్తున్న 28 రకాల సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కరీంనగర్ లోని కేడీసీసీ బ్యాంకులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ జిల్లాలో సహకార బ్యాంక్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సహకార సంఘాల కంప్యూటీకరణ ప్రాజెక్టు అమలు తీరు ఇతర సంఘాలకు ఆదర్శంగా ఉందని అభినందించారు. ఇక్కడ అమలు చేస్తున్న తీరుపై చర్చించి మరింత సమర్థవంతంగా తీర్చిదిద్ది ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాతోపాటు దేశవ్యాప్తంగా సహకార సంఘా లను పటిష్టపరిచేందుకు కృషిచేస్తామని చెప్పారు. 1900 కోట్ల రూపాయలతో దేశంలోని 63 సహకార సంఘాల కంప్యూటరీకరణ, వాటిని సహకార బ్యాంకుల కోర్ బ్యాంకింగ్ సిస్టంతో అనుసంధానం చేసే ప్రక్రియను మూడు సంవత్సరాలలో పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నాబార్డు ద్వారా కృషి చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. .సహకార వ్యవస్థకు నాబార్డు అందిస్తున్న తోడ్పాటును వివరించారు. సహకార బ్యాంక్, సహకార సంఘాల పరిధిలోని రైతులకు రూపే కిసాన్ క్రెడిట్ కార్డులు తద్వారా నగదు రహిత లావాదేవీలకు ప్రోత్సాహిస్తున్నామని చెప్పారు. గత సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటి పైలట్ ప్రాజెక్టును ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ఆరు సంఘాలలో (గట్టుదుద్దెనపల్లి, చొప్పదండి, సుల్తానాబాద్, గంభీరావుపేట, హుస్నాబాద్, రాయకల్)లో చేపట్టినట్లు అది విజయవంతం కావడంతో దానిని తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 904 సంఘాలతో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మొదటి దశలో 798 సంఘాలు గుర్తించగా (9 డీసీసీబీల పరిధిలో), అందులో 525 సంఘాలలో కంప్యూటరీకరణ పని మొదలైనట్లు తెలిపారు. రాష్ట్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడు కె రవీందర్ రావు మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాల కార్యకలాపాల కంప్యూటరీకరణ పనులు చురుకుగా జరుగుతున్నాయన్నారు. గట్టుదుద్దెనపల్లి, చొప్పదండి సంఘాల ద్వారా గ్రామాల్లో, రైతులకు అందుతున్న వివిధ సేవలను ఆయన ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడు కొండూరి రవీందర్‌రావు, కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డీఎండీ అమలోర్ పావనాథన్‌ను సాదరంగా ఆహ్వానించి సంఘాల కంప్యూటరీకరణ గురించి సమగ్రంగా వివరించారు. డాక్టర్ సీజీఎం నాబార్డు రాధాకిషన్, రాష్ట్ర ప్రాంతీయ కార్యాలయం జీఎం సత్యప్రసాద్, ఏజీఎం డాక్టర్ రవిబాబు, జిఎం సత్యనారాయణరావు, బ్యాంకు ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే వుచ్చిడి మోహన్‌రెడ్డి, సహకార సంఘ అధ్యక్షుడు కొండయ్య, చొప్పదండి సహకార సంఘ అధ్యక్షుడు పద్మాకర్‌రెడ్డి, సీఈఓలు, డైరెక్టర్లు, బ్యాంకు అధికారులు శ్రీధర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



వావ్.. చార్లెస్ వంతెన

స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.



ఆల్ఫ్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతేన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.

ఈ వంతెన భూ ఉపరితలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.

ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్-ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.

ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.

ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.

నవ్వుల్ నవ్వుల్

రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?
రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.



చుక్కలు కలపండి




దారి కనుక్కోండి




చెప్పగలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



బొమ్మ గీయండి



టంగ్ ట్విస్టర్స్

1. I would if I could, and if I could-n't, how could I?You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association



ఒకే అక్షరం

1. TOTAL	మొ	
2. BUD	మొ	
3. PLANT	మొ	

ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?

మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ....
2. సంధనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క
చెప్పగలరా? : జాబిలి
జంతర్‌మంతర్ : 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు
జంబ్లింగ్ వర్డ్స్ : 1.RAIN 2.WIDE 3.DUMB

SUPER HIT నేడే చూడండి



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.15,1.00,5.30,8.00,10.45
PVR 10.05,12.55,4.10,7.25,10.40
PVR 10.00,1.05,7.20,11.00
PVR 10.30,1.05,4.10,7.25,10.40
PVR 10.00,11.35,1.15,4.30,7.45,11.00
INOX 10.00,1.55,4.25,7.40,10.00
INOX 10.35,1.45,6.55,10.10
Cinemas AMEERPET 10.00,1.20,7.30,10.40
Cinemas SHAMEERPET 10.00,1.20,7.30,10.40
Cinépolis - కూకట్‌పల్లి 11.00,1.20,4.40,7.20,10.45
Cinépolis మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.40,10.50
Cinépolis అత్తాపూర్ 11.00,2.00,4.30,7.50,10.30
TIVOLI SECUNDERABAD 10.50,1.50,4.50,10.20
Cine Planet - కొంపల్లి 10.20,1.25,4.30,7.25
ఎ/సి - 10.00,1.10,7.40,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.15,9.00
ASIAN - ఉప్పల్ 10.30,1.20,4.30,7.10,10.30
CINEPRIDE మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
ASIAN - కూకట్‌పల్లి 10.30,1.30,4.20,7.25,10.30
ASIAN అత్తాపూర్ 10.30,1.35,4.30,7.35,10.40
ASIAN RADHIKA - కాప్రా 10.30,1.30,4.35,7.25,10.45
ASIAN దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.00
Cinetown ఎ/సి - మియాపూర్ 11.00,6.00
MULTIPLEX 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN చింతల్ 11.15,2.30,6.15,9.30
ASIAN హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళా ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సి ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 12.00,3.00,7.00,10.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC కృష్ణ కళామందిర్ - జనగాం | SVC శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం Dolby Atmos Sound System

వరంగల్

జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
శాంభవి - కాజిపేట
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
ఆనంద్ - భుపాలపల్లి
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్
శాంతి ఎ/సి - మర్రిపెడ
లక్ష్మి - స్టేషన్ ఘన్‌పూర్
తిరుమల - ములుగు
శ్రీ లక్ష్మి ఎ/సి - డోర్నకల్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
నారాయణ - హసన్‌పర్తి
మోహన్ - కేసముద్రం
భారతీయ - వర్ధన్నపేట
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చెల్పూర్
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
బాలాజీ ఎ/సి - చేర్యాల

ఖమ్మం

పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస - మధిర
వాసవి 70 ఎ/సి - వైరా
శివం ఎ/సి - సారపాక
బాలాజీ ఎ/సి - దమ్మపేట
శ్రీదుర్గా ఎ/సి - బోనకల్
లక్ష్మీనరసింహా - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం
వెంకటలక్ష్మి ఎ/సి - చెర్ల
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్

సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
శారదా కళామందిర్ - కమలాపూర్
శివరామకృష్ణ - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్

దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట
శ్రీనివాస ఎ/సి - భీంగల్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
భువనేశ్వర్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - మక్తాల్
రాఘవేంద్ర - దేవరకద్ర
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
సత్యనారాయణ - మద్దూరు
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబ - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
వెంకటరమణ - నేరేడుచర్ల
తారా సినిమా - మోత్కూరు
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్

నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
కమల ఎ/సి - బైంసా

మెదక్

గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
దేవి సిసి - నర్సాపూర్
సంతోష్ - రామయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి


శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్

పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
అపర్ణ ఎ/సి - మాన్వి
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్
లక్ష్మి 70 ఎ/సి - కర్తగి
సవిత - దేశాయ్‌క్యాంప్
భారత్ ఎ/సి - దేవదుర్గ
విజయ ఎ/సి - మస్కి
శ్రీలక్ష్మి ఎ/సి - కొప్పల్

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
PRASADS 10.15,11.15,2.00,4.30,5.00,7.45,10.15
PVR ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.00,4.00,7.25,11.00
PVR సెంట్రల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00
PVR ఫోరం - కూకట్‌పల్లి 10.25,11.30,1.30,4.35,7.00,7.40,10.45
ఎ/సి -అమీర్‌పేట్ 10.30,1.20,7.10,10.10
శామీర్‌పేట్ ఎ/సి -11.00,2.00,7.40
Cinépolis కూకట్‌పల్లి - 10.45,1.45,4.45,7.45,10.45
Cinépolis మల్కాజ్‌గిరి - 10.45,1.45,4.45,7.50,9.50,10.55
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
Cinépolis అత్తాపూర్ - 11.00,1.20,4.40,7.20,10.45
TIVOLI సికింద్రాబాద్ - 11.00,1.50,4.40,7.30,10.30
కొంపల్లి - 10.40,1.35,4.20,7.40,10.35
దిల్‌సుఖ్‌నగర్ - 10.30,1.30,4.30,7.30,10.40
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.20,7.30,10.20
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,6.00,9.15
INOX బంజారాహిల్స్ - 10.00,1.50,4.25,7.40,10.00
INOX కాచిగూడ - 10.25,1.20,4.20,7.20,10.20
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.40,1.30,4.30,7.35,10.40
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
స్వప్న - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN రాధికా - కాప్రా 10.40,1.40,4.30,7.35,10.30
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.30,6.15,9.15
MULTIPLEX ఎల్.బినగర్ - 11.00,1.45,4.30,7.15,10.15
ASIAN షెహన్ షా - చింతల్ - 11.30,2.15,9.15
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ 10.40,1.40,4.40,7.40,10.40
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.40,1.35,4.30,7.35,10.30
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

శుక్రవారం నుండి:
BR హైటెక్ 70 ఎంఎం ఎ/సి - మాదాపూర్
సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
శ్రీసాయిపూజా 70 ఎంఎం ఎ/సి - సూరారం
శివరంజని డీలక్స్ ఎ/సి - ఇస్నాపూర్
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్
కృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఆలియాబాద్
SSV సినీపార్క్ 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజిపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

శుక్రవారం నుండి
వెంకటేశ్వర - ఆమన్‌గల్
బాలాజి - దమ్మాపేట
లక్ష్మిశ్రీనివాస - ఎన్కూర్
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
కమల ఎ/సి - భైంసా
శ్రీలక్ష్మి - డోర్నకల్
అచ్చిరెడ్డి - హాలియ
దుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
శ్రీనివాస - కడ్తాల్

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్ : ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు

ఇండేన్, హెచ్‌పీ : ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

ఏజన్సీ పేరు	ఫోన్ నంబర్లు	ఆన్‌లైన్ బుకింగ్ నెంబర్లు
గంగా(హెచ్‌పీ)	2228274	9666023456
భార్గవి (హెచ్‌పీ)	2240751	9666023456
ప్రశాంత్(ఇండేన్)	2240764	9848824365
నిర్మల(భారత్)	2229144	9440156789
ఓం శ్రీ సాయిరాం(భారత్)	2225222	9440156789

వసుంధర(భారత్)
ఫోన్ : 2259599
బు.నె : 9440156781

ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునేందుకు అన్ని ఏజెన్సీలలో 24 గంటల సౌకర్యం

-కరీంనగర్, క్రైం

ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్ రూరల్: మండలంలోని బొమ్మకల్ గ్రామంలో సంత్‌శ్రీ ఆశరామ్‌జీ బాపు ఆశ్రమం ఆధ్వర్యంలో గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామస్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులను అందించారు. సుమారు 150 మంది పాల్గొని పరీక్ష చేసుకున్నారు. అంతకు ముందు గీతాభాగవతాలు సత్సంగం నిర్వహించి మెగా శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిర్వహకులు ఓంకార్, గ్రామ సర్పంచ్ పురుమల్ల లలిత శ్రీనివాస్, ఆంజనేయులు, పాశం తిరుపతి, నేరెళ్ల శ్రీనివాస్, తోట రాజేందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేత్రదానం

కరీంనగర్ రూరల్: మండలంలోని దుర్శేడ్ గ్రామానికి చెందిన మద్ది అనూష (20) మరణించగా తండ్రి రాములు మంగళవారం అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వారిని సంప్రదించారు. వారు నేత్రాలను సేకరించి హైదరాబాద్‌లోని ఎల్‌బి ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలించి భద్ర పరిచారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, చింతల కిషన్, వాసాల శ్రీనివాస్, కిరణ్, సంపత్‌రెడ్డి, సతీష్‌కుమార్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఐస్ స్కేటింగ్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి

కొత్తపల్లి: డిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ ఐస్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ ఎంపిక పోటీలలో 11నుంచి 17 యేళ్ల విభాగంలో ఆల్ఫోర్స్ ఈటెక్నో స్కూల్‌కు చెందిన విద్యార్థి ఎంపికయ్యాడు. పాఠశాలకు చెందిన ఎన్ ప్రజ్వల్ అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి త్వరలో రష్యాలో నిర్వహించే పోటీలకు ఎంపికయ్యాడని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందించారు.

పోలీసు శాఖ ఫోన్ నంబర్లు



పోలీస్ కమిషనర్	వీబీ కమలాసన్‌రెడ్డి	9440795100
అదనపు సీపీ		9440795101
ఏసీపీ	జె రామారావు	9440795111
ట్రాఫిక్ ఏసీపీ	ఎ అశోక్‌కుమార్	9440795103
రూరల్ ఏసీపీ	వి తిరుపతి	9440795106
ఒకటవ ఠాణా సీఐ	తుల శ్రీనివాసరావు	9440795121
రెండో ఠాణా సీఐ	టి మహేశ్‌గౌడ్	9440795107
మూడవ ఠాణా సీఐ	జి విజయ్‌కుమార్	9440904818
మహిళా ఠాణా సీఐ	బి శ్రీనివాస్‌రెడ్డి	9440900986
ట్రాఫిక్ సీఐ	ఎస్ సదానందం	9440795108
ట్రాఫిక్ సీఐ-2	జి సీతారెడ్డి	9440900985
రూరల్ సీఐ	కె శశిధర్‌రెడ్డి	9440795109
సీసీఎస్ సీఐ	టి లక్ష్మిబాబు	9440795153
కంట్రోల్ రూం	టోల్ ఫ్రీ నెంబర్	100
అగ్నిమాపక కేంద్రం	కరీంనగర్	2243399
క్రైం స్టాపర్	కరీంనగర్	1090
ఉమెన్ ప్రొటెక్షన్‌సెల్	కరీంనగర్	1091
డయల్ యువర్ సీపీ	కరీంనగర్	0878-2262303
ఏసీబీ కార్యాలయం	కరీంనగర్	2243639
ఏసీబీ ట్రోల్ ఫ్రీ	కరీంనగర్	155361
ఏసీబీ డీఎస్పీ	టి సుదర్శన్	9440446150

-(కరీంనగర్, క్రైం)

పోలీసులను వెంటాడిన ఇసుక మాఫియా

కొత్తపల్లి: ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇసుక అక్రమ రవాణా చేసే క్రమంలో ముందస్తుగానే వందలాది ట్రాక్టర్ డ్రైవర్లు కాపాలా కాస్తున్నారు. అధికారుల రాకపోకలను గమనిస్తూ ఇసుక ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. ఎవరైనా అధికారులు గాని, పోలీసులు గాని వస్తే వారిని వెంబడించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మంగళవారం కూడా అదే తీరు కనిపించింది. శాతవాహన యూనివర్సిటీ నుంచి ప్రారంభమైన బ్లూకోటు పోలీసులు మల్కాపూర్ వద్ద పెట్రోల్ పోసుకుంటున్న క్రమంలో అక్కడ ఇసుక మాఫియా మాటు వేసింది. పోలీసులు ఎక్కడికి వెళ్తున్నారో చూస్తూ వారిని వెంబడించారు. మల్కాపూర్ మీదుగా చింతకుంట బైపాస్ నుంచి పోలీసుల వెంట ద్విచక్ర వాహనాలతో వెంబడించారు. గ్రామస్థులకు ఇదో సినిమా తరహాలో కనిపించింది. చివరకు పోలీసులు శాంతినగర్ వరకు వెళ్లగా అక్కడికి చేరుకొని మాటు వేశారు. ఇసుక ట్రాక్టర్‌ల కోసం వస్తున్నారనే నెపంతో ఇలా తెగిస్తున్నారు. ట్రాక్టర్‌లు అక్రమ రవాణా చేసే సమయంలో అతివేగం ప్రాణాలకు సంకటంగా మారింది. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



చింతకుంట బైపాస్ నుంచి వెల్తున్న బ్లూకోట్స్ పోలీసులను వెంబడిస్తున్న ఇసుక మాఫియా

అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ

కొత్తపల్లి: మండలంలోని రేకుర్తి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం గ్రామ సర్పంచ్ నందెల్లి పద్మ ప్రకాష్ భూమి పూజ చేశారు. గ్రామ పంచాయతీ నిధులు లక్ష రూపాయలతో మురికి కాలువ నిర్మాణం, అదేవిధంగా పాత పల్లెలోని శ్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మాణం గ్రామ పంచాయతీ నిధులు లక్ష 50వేల రూపాయలతో పనులు చేపట్టారు. బుడిగ జంగాల కాలనీలో శ్మశాన వాటిక చుట్టూ కంచె ఏర్పాటు చేసి, బోరింగువేసి స్నాపు గదులు ఏర్పాటు చేస్తామని అంబేద్కర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌ను కూడా కట్టిస్థామని హామీ ఇచ్చారు. సర్వే నెంబర్ 137లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశానుసారం ఎమ్మెల్యే నిధులతో శ్మశాన వాటిక ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీఈసీ ఎదుల్ల శేఖర్, ఉప సర్పంచ్ కృష్ణగౌడ్, వార్డు సభ్యులు రాచకొండ నరేష్, రామకృష్ణ, నారాయణ, గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు అస్తపురం నర్సయ్య, మొండయ్య, కత్తెర పాక ఆంజనేయులు, సాయి, ఎజాజ్, కనుకవ్వ, నర్సవ్వ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న సర్పంచ్ నందెల్లి పద్మ

తల్లి పాలు శ్రేష్టమైనవి

● చల్మెడలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు

కరీంనగర్ రూరల్: పిల్లలకు తల్లి పాలు ఎంతో శ్రేష్టమైనవని చల్మెడ వైద్య కళాశాల సూపరిండెంట్ ఆసీం ఆలీ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో చల్మెడ ఆసుపత్రిలో మంగళవారం తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ ఆసీం ఆలీ మాట్లాడుతూ బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లి పాలు చాలా ముఖ్యమైనవన్నారు. ముర్రుపాలలో రోగ నిరోధక శక్తి ఉంటుందని అలాగే పోషకాలను కలిగి ఉండటం మూలంగా పిల్లల ధృడంగా తయారవుతారన్నారు. పుట్టిన నాటి నుంచి 6 నెలల వరకు తల్లిపాలు పట్టించాలని సూచించారు. తల్లి పాల వారోత్సవాలను ఈ నెల 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిడియాట్రిక్ హెచ్‌డీడీ ప్రొఫెసర్ వి నర్సింహరెడ్డి, ప్రొఫెసర్ మాడురి శ్రీనివాస్, గైనిక్ డాక్టర్ రమ్య, పీజీ వైద్య విద్యార్థులు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన మండల నాయకులు

కరీంనగర్ రూరల్: సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల, జిల్లెల గ్రామాలలోని దళితులను పరామర్శించడానికి వచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్‌ను కరీంనగర్ రూరల్ మండల బీజేపీ నాయకులు నగరంలో మర్యాద పూర్వకంగా కలిశారు. స్వాగతం పలికి అనంతరం శాలువాతో సత్కారించారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు ఉరాడి శివారెడ్డి మాట్లాడుతూ దళితులపై దాడి చేయడం హేయమైన చర్యగా పరిగణిస్తున్నామని బీజేపీ పార్టీ దళితులకు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, ఎడవెల్లి విజయేందర్‌రెడ్డి, నారాయణరావు, మల్లేశ్ యాదవ్, కుమార్, నరేష్, శ్రీనివాస్, వీరేశం, జితేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సినిమాగైడ్



శివ	గౌతమ్‌నంద
వెంకటేశ్వర	నిన్నుకోరి
రాజాడీలక్స్	మాయామల్
సాయికృష్ణ	గౌతమ్‌నంద
తీరందాజ్	ఫిదా
శ్రీ తిరుమల	వాసుకీ
మమత	ముబారాక్ ఆన్ (హి)

ప్రతిమ మల్టీప్లెక్స్

స్క్రీన్-1:
ఫిదా: 11ఉ, 1.30మ, 4.40సా, 7.30రా, 10.20రా,

స్క్రీన్-2:
గౌతమ్‌నంద (తె): 10.45ఉ, 1.45మ, 4.45సా, 7.45రా, 10.45రా,

అత్యవసరం



ఎమర్జెన్సీ	108
సివిల్ ఆసుపత్రి	2243580
ప్రతిమ అంబులెన్స్	2235465
అంతిమ సంస్కార్ అంబులెన్స్	2241208
బ్లడ్ బ్యాంకులు..	
సివిల్ ఆసుపత్రి	2240337
ప్రతిమ మెడికల్ కాలేజి	2216500/2216555
చల్మెడ మెడికల్ కాలేజి	2285565/2285130
సంజీవిని బ్లడ్ బ్యాంక్	2232343
లైఫ్ లైన్ బ్లడ్ బ్యాంక్	2265843
రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్	08786451199
	2233077

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	70.00	79.00
విత్‌స్కిన్	110.00	115.00
స్కిన్‌లెస్	140.00	150.00
బోన్‌లెస్	260.00	300.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

బులియన్



బంగారం
(24క్యారెట్లు) : 29,900
(22క్యారెట్లు) : 27,390
వెండి(కిలో) : 40,550

రైతు బజార్ ధరలు




పేరు	కిలో ధర. రూ.
టమాటలు	80.00
బెండకాయలు	30.00
పచ్చి మిర్చి	80.00
బీరకాయలు	50.00
కాకరకాయలు	40.00
ఉల్లి(తెల్లది)	15.00
క్యాబేజీ	30.00
వంకాయలు	30.00
బీన్స్	50.00
దొండకాయలు	40.00
గోరుచిక్కుడు	30.00
కూరఅలసంద	30.00
చిక్కుడు కాయ	40.00
కాలిఫ్లవర్	60.00
క్యారెట్	70.00
సొరకాయ(ఒకటి)	20.00
ఆలుగడ్డ	20.00
గంగవాయిలికూర	20.00
చుక్కకూర	50.00
చామగడ్డ	40.00
పాలకూర	40.00
తోటకూర	30.00
కొత్తిమీర	160.00
కీరదోసకాయ	40.00
మటన్(పొట్టేలు)	500.00

సరుకులు

శనగపప్పు	120.00
కంది పప్పు	100.00
పెసర పప్పు	80.00
మినప పప్పు	110.00
గోధుమ పిండి	32.00
గోధుమ రవ్వ	35.00
మైసూర్‌పప్పు	75.00
శనగ పిండి	130.00
చింతపండు	100.00
ఎల్లిగడ్డలు	160.00
అల్లం	60.00
చక్కెర	42.00

బియ్యం ధరలు (క్వింటాలుకు..)

రకాలు	పాతవి	కొత్తవి
బీపీటీ	4200	3800
హెచ్‌ఎంటీ	4400	3900
ఎర్రమల్లెలు	3000	2800
స్వర్ణమసూరి	3400	2500
జై శ్రీరాం	5000	4200



మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

విలేకరుల ఫోన్ నంబర్లు

చొప్పదండి	98484 45081
గంగాధర	94411 22601
రామడుగు	99590 12366

WhatsApp

నిరుపయోగంగా రైల్వే క్వార్టర్లు

● బిచ్చగాళ్లు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయం ● పట్టించుకోని రైల్వే సిబ్బంది



నిరుపయోగంగా ఉన్న రైల్వే క్వార్టర్లు



తలుపులు లేకుండా ఉన్న క్వార్టర్స్ బాత్ రూంలు

గంగాధర : గంగాధర చౌరస్తాను ఆనుకుని ఉన్న దక్షిణ మధ్య రైల్వే స్టేషన్ క్వార్టర్స్ బిచ్చగాళ్లు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సమారు 18 ఏళ్ల క్రితంగా గంగాధర జీపీ పరిధిలోని మంగపేట గ్రామ సమీపంలో రైల్వే స్టేషన్, ఇక్కడ పని చేసే రైల్వే కూలీలు, సిబ్బంది కోసం మూడు భవనాలు, 18 గదులను నిర్మించారు. అయితే రైల్వేలైన్ నిర్మాణం పనులు కేవలం ఇటు జగిత్యాల, అటు కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, మందమర్రి, సిర్పూర్ కాగజ్‌నగర్ వరకు పూర్తికావడంతో ఒకే ఒక్క పుష్పుల్ రైలు మాత్రమే 18 ఏళ్ల కాలం గంగాధర రైల్వే స్టేషన్ నుంచి నడిచింది. దీంతో ఉదయం, సాయంత్రం మాత్రమే ట్రేన్ ఉండడంతో ప్రయాణికులు పెద్దగా లేకపోగా రైల్వే స్టేషన్‌లో సిబ్బంది నియామకం, రైల్వే కూలీలు కూడా అంతంత మాత్రంగా వచ్చి వెళ్తున్నారు. ఈ కారణంగా రైల్వే స్టేషన్‌ను ఆనుకుని నిర్మించిన సిబ్బంది క్వార్టర్స్‌లో రైల్వే సిబ్బందిగాని, రైల్వే హమాలీలుగాని ఉన్న దాఖలాలు లేకుండా పోయారు. దీంతో పరిసర ప్రాంతాల్లో తిరిగే బిచ్చగాళ్ళకు ఆవాసాలుగా మారగా, అనేక గదులు ఖాళీగా ఉండడంతో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నట్టు పరిసర ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు.

ఈ క్వార్టర్లలోకి ఎవరు వస్తున్నారో, ఎవరు వెళ్తున్నారో ఎవరికి అంతు చిక్కని వ్యవహారంగా మారగా, రైల్వే అధికారులు ఎవరు వీటి గురించి పట్టించుకున్న దాఖలాలు లేకుండా పోయాయి. ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌లో రాత్రి వేళల్లో మందు బాబులకు అడ్డాగా ఉన్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం జగిత్యాల నుంచి మోర్తాడ్, నిజామాబాద్ వరకు రైల్వేలైన్ నిర్మాణం పనులు పూర్తికావడంతో నిజామాబాద్, జగిత్యాల నుంచి గంగాధర నుంచి కరీంనగర్, పెద్దపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్ వరకు పలు ట్రిప్పులు రైలు తిరుగుతుండగా, అనేక గూడ్స్ రైళ్ల రాకపోకలు పెరిగాయి.

దీంతో గంగాధర రైల్వేస్టేషన్‌లో మూడు షిఫ్టుల ముగ్గురు రైల్వే మేనేజర్లు డ్యూటీలో ఉంటున్నారు. కాని ఎవ్వరూ ఈ క్వార్టర్స్ వైపు మాత్రం శ్రద్ధ చూపిన దాఖలాలు లేవనే ఆరోపణలు ఉన్నాయి.

అయితే క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండడంతో భవనాలు శిథిలావస్థకు చేరగా, భవనాల లోపల కిటికి రెక్కలు, డోర్స్, బాత్ రూమ్స్ డోర్స్‌ను గుర్తు తెలియన వ్యక్తులు ఎత్తుకెళ్లారు. దీంతో గదులకు తలుపులు, కిటికిలకు రెక్కలు లేకుండా ఉండగా, బాత్ రూమ్స్‌కు తలుపు లేకుండా పోయాయి.

మరమ్మతులు చేస్తే ఉపయోగంలోకి

గంగాధర రైల్వే స్టేషన్‌లో నిర్మించి నిరుపయోగంగా వదిలిన క్వార్టర్స్‌కు మరమ్మతులు చేస్తే మళ్లీ ఉపయోగంలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. నిజామాబాద్ టు సిర్పూర్ కాగజ్‌నగర్ వరకు ప్యాసింజర్ రైళ్ల రాకపోకలు పెంచగా, గూడ్స్ రైళ్ల రాకపోకలు కూడా పెరిగాయి. ఈ దృష్ట్యా భవిష్యత్తులో క్వార్టర్స్‌లో రైల్వే సిబ్బంది, రైల్వే హమాలీలు నివాసం ఉండేలా రైల్వేశాఖ అధికారులు చొరవ తీసుకుని మరమ్మతులు చేపడితే మళ్లీ వినియోగంలోకి భవనాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

అధికారులు, పోలీసులు దృష్టి సారించాలని పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధి పనుల ప్రొసీడింగ్స్‌ను అందించిన ఎమ్మెల్యే

గంగాధర : మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు జారీ అయిన ప్రొసీడింగ్స్ కాపీలను మంగళవారం ఎమ్మెల్యే బొడిగె శోభ పంపిణీ చేశారు. మండలంలోని గర్శకుర్తి గ్రామంలో పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజురు చేస్తూ జారీ చేసిన ప్రొసీడింగ్ ప్రతిని సర్పంచ్ కల్వకోట సవితా దేవి, ఆ సంఘం అధ్యక్షుడు అన్నల్‌దాస్ లక్ష్మీరాజం, కార్యదర్శి అలువాల రాజేశంకు అందించారు. ఉప్పరమల్యాల అంబేద్కర్ భవన నిర్మాణం పనులు పూర్తిచేయడానికి రూ. 5 లక్షలు, మల్లాపూర్ గ్రామంలో రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు కాగా, సంబంధిత ప్రతులను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు అందించారు.

వర్గీకరణ జరిగే వరకు ఉద్యమం ఆగదు

గంగాధర : ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించే దాక ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఉద్యమం ఆగదని ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకుడు బెజ్జంకి అనిల్, మండలశాఖ కన్వీనర్ ప్రణయ్ అన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఉద్యమం ద్వారా ఏబీసీడీ వర్గీకరణ జరిగితే మాదిగలు, మాదిగ ఉపకులాలకు ఎంతో ప్రయోజనం జరుగుతుందన్నారు. చిరంజీవి, జితేందర్, కిరణ్, ప్రశాంత్, రాజేశ్ పాల్గొన్నారు.

రుక్మాపూర్‌లో లెదర్‌పార్కును ఏర్పాటు చేయాలి

చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్‌లో లెదర్‌పార్కును ఏర్పాటు చేయాలని యువజన కాంగ్రెస్ పార్లమెంటరీ అధ్యక్షుడు నాగిశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన చొప్పదండిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో లెదర్‌పార్కును ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, రుక్మాపూర్ లెదర్‌పార్కును విస్మరించారని అన్నారు. ఈ సమావేశంలో సింగిల్ విండో ఛైర్మన్ పద్మాకర్ రెడ్డి, నాయకులు నెరుమట్ల మోహన్, ముద్దం తిరుపతి, లంక అజయ్, లంక శ్రీనివాస్, లింగారెడ్డి, మునిగాల సుధాకర్, మల్లేశ్, సత్యంలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

చొప్పదండి: చొప్పదండి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రెండవ వార్డులోని మర్లవాడలో 3 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. హనుమాన్ ఆలయం వద్ద డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమ ర గొండ తిరుపతి, ఆరెల్లి చంద్రశేఖర్, కచ్చు రాజమల్లు, అమర గొండ రమేశ్, మల్లేశ్, ఆంజనేయులు, గంజి జీవన్, పెద్దెల్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

రామడుగు: రామడుగు మోడల్ స్కూల్‌లో 6,7,9 వ తరగతితో పాటు ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీలో ఉన్న ఖాళీఉన్న సీట్ల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్స్‌పాల్ తెలిపారు. 5వ తేది లోపు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ చేసుకోవాలన్నారు. 6,7,9 తరగతి విద్యార్థులకు 8 ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని ప్రిన్స్‌పాల్ తెలిపారు.

గుండి వేణుగోపాల స్వామి జీర్ణోద్ధరణ

రామడుగు:రామడుగు మండలం గుండి గ్రామంలోని పురాతన వేణు గోపాలస్వామి దేవాలయంను జీర్ణోద్ధరణకు గ్రామస్థులు స్వీకారం చుట్టారు. మంగళవారం ప్రముఖ జ్యోతిష్య వాస్తు ఆగమ శాస్త్ర నిపు ణులు నమిలికొండ రమణాచార్యస్వామి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఆల యాన్ని పరిశీలించి సవరణ చేయుటకు నిర్ణయించారు. ఈ నెల14 నుంచి 17 వరకు ఆలయ పునఃప్రతిష్టజ జీవోద్ధరణకు ముహూర్తం నిర్ణయించారు. పురోహితుడు రాజశేఖర శర్మచ,అర్చకుడు కలకుంట్ల వేణుగోపాలచార్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గంగాధర : విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని టీఆర్‌ఎస్‌వీ జిల్లా ఇన్‌చార్జి ఫరీజ్, జిల్లా కో ఆర్డినేటర్ ద్యావ మధుసూదన్ అన్నారు. గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం టీఆర్‌ఎస్‌వీ సభ్యత్వాన్ని విద్యార్థులకు అందించారు. పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు కల్పి ందన్నారు. కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందించే లక్ష్యంగా ప్రభుత్వం పావులు కదుపుతుందని, దీన్ని ప్రతి ఒక్కరు స్వాగతించాల్సిన విషయమని అన్నారు. టీఆర్‌ఎస్‌వీ, టీఆర్‌ఎస్ నాయకులు అనిల్, అజయ్, బాపురెడ్డి, రేండ్ల రాజిరెడ్డి, సురేశ్, గంగన్న, మధు, కరుణాకర్‌రెడ్డి, భగత్, వినోద్ పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

● వీసీవోలకు ఎంపీడీవో హెచ్చరిక



మాట్లాడుతున్న ఎంపీడీవో కుమారస్వామి

గంగాధర : నిరక్షరాస్యులైన వయోజనుల కోసం నెలకొల్పిన వయోజన విద్యా కేంద్రాలను వీసీవోలు విధిగా తెరిచి రాత్రి వేళల్లో విద్యాబోధన చేయకపోతే వేటు తప్పదని ఎంపీడీవో అలుగోజు కుమారస్వామి హెచ్చరించారు.' సాక్షర భారత్ ' చదువులకు స్వస్తేనా..? శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తా కథనానికి కరీంనగర్ జిల్లా వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ జయశంకర్, ఎంపీడీవో కుమారస్వామి స్పందించారు. ఎంపీడీవో కుమారస్వామి మాట్లాడుతూ వయోజనుల ఆధార్ కార్డుల జిరాక్స్ ప్రతులను మండల కేంద్రంలోని కార్యాలయంలో అందించాలని, వయోజన విద్యా కేంద్రాలను విధిగా తీసి రాత్రి వేళల్లో వయోజనులకు విద్యాబోధన చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో వంద శాతం అక్షరాస్యత సాధించే వరకు వీసీవోలు వయోజనులకు విద్యాబోధన చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేదిలేదని ఆయన హెచ్చరించారు. కరీంనగర్ వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ జయశంకర్, ఎం సీవో రమేశ్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ఎంసీవోలకు, వీసీవోలకు 3 నెలల చొప్పున హానరోరియం విడుదల అయ్యిందని త్వరలోనే అందిస్తామన్నారు. బుక్స్, వస్తు సామాగ్రి జిల్లాకు సరఫరా అయ్యిందని త్వరలోనే అన్ని మండల కేంద్రాలకు సరఫరా చేస్తామని వివరించారు.

బీడీ కార్మికుల సమస్యలపై అధ్యయనం



వివరాలు తెలుసుకుంటున్న కార్మికశాఖ అధికారి

చొప్పదండి: బీడీ కార్మికుల స్థితిగతులు, సమస్యలపై కార్మిక శాఖ సహాయ కార్యదర్శి ఉత్తమ్‌సింగ్ పరిశీలించారు. మంగళవారం ఆయన చొప్పదండిలోని బీడీ కంపెనీని సందర్శించారు. బీడీ కార్మి కులకు ఇస్తున్న కూలీ, వసతులు, సౌకర్యాలు, పీఎఫ్ లాంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధి కారు లకు నివేదిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. డీఆర్‌డీవో వెంకటేశ్వర్‌రావు, ఎంపీపీ భూంరెడ్డి, జడ్పీటీసీ సాంబయ్య, ఎంపీడీవో అన్వర్ హుస్సేన్‌లు ఉన్నారు.

రామడుగులో

రామడుగు: గోపాల్‌రావుపేటలో బీడి కార్మికులతో జాతీయ కార్మికశాఖ సహాయక కార్యదర్శి ఉత్తమ్‌సింగ్, డీఆర్ టడీవో వెంకటేశ్వర్ రావులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధారాణి, ఏపీఎం భువనచంద్ర, ఏపీవో చంద్రశేఖర్, రాజేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శితదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



కల్తీ వస్తువుల సమాచారాన్ని అందించండి

ఎం చంద్రశేఖర్ ఎస్సై

ప్రశ్న: కల్తీ వస్తువులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: కల్తీ వస్తువుల తయారీపై తనిఖీలు చేస్తున్నాం. అనుమానిత ప్రదేశాలను, కల్తీ వస్తువులు విక్రయించే దుకాణాలపై నిఘా పెట్టాం.

ప్ర: రోడ్డు నిబంధనల ఉల్లంఘనపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: ఆటో డ్రైవర్లకు చేసిన సూచనలేమిటి?

జ: ఆటో డ్రైవర్లకు సమావేశాలు నిర్వహించి పలు సూచనలు చేశాం. ఆటో డ్రైవర్లు కచ్చితంగా యూనిఫాం ధరించి ఉండాలి. లైసెన్సుతోపాటు వాహన బీమా చేయించాలి.

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల

ADVANCE BOOKING NOW OPEN*



INDRA CINEMAS రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ

తారకరామా 70 ఎంఎం - కాచిగూడ

శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్

వెంకటాద్రి 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

PRASADS **ప్రసాద్స్** లార్జ్ స్క్రీన్ - ఎన్.టి.ఆర్ గార్డెన్

- PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR ఎ/సి - మాదాపూర్
- PVR ఎ/సి - బంజారాహిల్స్
- PVR ఎ/సి - పంజాగుట్ట
- PVR ఎ/సి - కూకట్‌పల్లి
- INOX - బంజారాహిల్స్
- INOX ఎ/సి - కాచిగూడ
- ఎ/సి - అమీర్‌పేట్
- ఎ/సి - శామీర్‌పేట్
- Cinepolis ఎ/సి - కూకట్‌పల్లి
- Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
- Cinepolis ఎ/సి - అత్తాపూర్
- TIVOLI - సికింద్రాబాద్
- Cine Planet ఎ/సి - కొంపల్లి
- మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- లక్ష్మీకళ - మూసాపేట్
- ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
- ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
- ASIAN రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- సినీటౌన్ - మియాపూర్
- MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- షా షహెన్‌షా - చింతల్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- ప్రతిమ - కరీంనగర్
- ఎస్2 - వరంగల్
- INDRA స్వప్న మాల్ - బీదర్

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్

షామా సినిమా 70 ఎంఎం ఎ/సి - జహానుమా

ప్రియా 70 ఎంఎం ఎ/సి - మల్లేపల్లి

మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర

శ్రీసాయిరాజా 70 ఎంఎం ఎ/సి - ముషీరాబాద్

యాదగిరి 70 ఎంఎం ఎ/సి - సంతోష్‌నగర్

సెన్సేషన్ ఇన్‌సోమియా 70 ఎంఎం ఎ/సి - ఖైరతాబాద్

ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక


శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్

సెలక్ట్ 70 ఎంఎం ఎ/సి - మచ్చబొల్లారం

జెమిని పిక్చర్ ప్యాలెస్ - వరంగల్	శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్	లక్ష్మి 70 ఎ/సి - కొప్పల్	అమర్ ఎ/సి - గంగావతి
తిరుమల - నిజామాబాద్	సాయిరాజా - షాద్‌నగర్	దుర్గా కళామందిర్ - జగిత్యాల	మంజునాథ్ - సింధనూర్
మమత ఎ/సి - కరీంనగర్	శ్రీనివాస ఎ/సి - తాండూరు	ఎస్‌ఎన్‌టి - రాయచూర్	జయశ్రీ ఎ/సి - షాపూర్
ఆదిత్యా 70 ఎ/సి - ఖమ్మం	సినీమ్యాక్స్ - జహీరాబాద్	శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ	వెంకటేశ్వర 70
దేవి కాంప్లెక్స్ - వరంగల్	పరమేశ్వరి - కొత్తగూడెం	మీరాజ్ సినీమాస్ - గుల్బర్గ	ఎ/సి - బసవకళ్యాణి
నటరాజ్ - నిజామాబాద్	అలంకార్ - సూర్యాపేట్	ముక్తా ఎ2 - గుల్బర్గ	మరియు మీ
శ్రీగణేష్ ఎ/సి - ఆదిలాబాద్	శ్రీనివాస ఎ/సి - కోదాడ	అమర్ 70 ఎ/సి - బాల్కి	అభిమాన థియేటర్లలో

INDRA FILMS RELEASE

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



సప్న 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్

అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్


రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

- PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR ఎ/సి - మాదాపూర్
- PVR ఎ/సి - బంజారాహిల్స్
- PVR ఎ/సి - పంజాగుట్ట
- PVR ఎ/సి - కూకట్‌పల్లి
- INOX - బంజారాహిల్స్
- INOX ఎ/సి - కాచిగూడ
- ఎ/సి - అమీర్‌పేట్
- ఎ/సి - శామీర్‌పేట్
- Cinepolis ఎ/సి - కూకట్‌పల్లి
- Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
- Cinepolis ఎ/సి - అత్తాపూర్
- TIVOLI - సికింద్రాబాద్
- Cine Planet ఎ/సి - కొంపల్లి
- మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- లక్ష్మీకళ - మూసాపేట్
- ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
- ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
- ASIAN రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- సినీటౌన్ - మియాపూర్
- MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- షా షహెన్‌షా - చింతల్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- ప్రతీమ - కరీంనగర్
- ఎస్2 - వరంగల్

రామకృష్ణ 70 - వరంగల్ | **కిన్నెరసాని 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం**

రంగా 70 ఎంఎం ఎ/సి - వనపర్తి | మరియు మీ అభిమాన థియేటర్లలో

Releases - 9296509333 / 9989522999



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళా - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30

రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

వెంకటరామా - వరంగల్	రాజా డీలక్స్ - కరీంనగర్	నటరాజ్ - హుస్నాబాద్	నవరంగ్ - గద్వాల్
శ్రీదేవి - నిజామాబాద్	తిరుమల ఎ/సి - నిర్మల్	పరమేశ్వర - కొత్తగూడెం	రామకృష్ణ - వరంగల్
నటరాజ్ - ఆదిలాబాద్	రంగ ఎ/సి - వనపర్తి	సితారా - సంగారెడ్డి	రాఘవ - మిర్యాలగూడ
కిన్నెరసాని - ఖమ్మం	సాయిబాలాజీ - సత్తుపల్లి	వాసవి ఎ/సి - మధిరా	

VENKAT MOVIES - 9620769301, 9553922940, 9490992244

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా - మూసాపేట్ 11.30AM

విజయలక్ష్మి మల్టీప్లెక్స్ - ఎల్.బి.నగర్

మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

అంజలి 70 - సికింద్రాబాద్ 11.15AM

PRASADS PVR PVR PVR PVR INOX INOX Cinepolis Cinepolis Cinepolis TIVOLI Cine Planet ASIAN ASIAN ASIAN ASIAN ASIAN Cinetown ASIAN ASIAN GEETHA ASIAN

మహేశ్వరి ఎ/సి - మహబూబ్‌నగర్ | **తిరుమల** 70 ఎంఎం ఎ/సి - ఉట్నూర్

రంగ 70 ఎంఎం ఎ/సి - వనపర్తి | **???** - వరంగల్

బాబా 70 ఎంఎం ఎ/సి - నారాయణపేట | మరియు మీ అభిమాన థియేటర్లలో

CHINMYANANADA FILMS thro PRK RELEASE - 9154578901

1940లో ఒక గ్రామం (జాతీయ అవార్డు చిత్రం), హై స్కూల్, కమలతో నా ప్రయాణం, లజ్జ లాంటి విభిన్న తరహా చిత్రాల దర్శకులు నరసింహా నంది దర్శకత్వం వహించిన కమర్షియల్ ఎంటర్‌టైనర్

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

సినీప్లానెట్ మల్టీప్లెక్స్ - కొంపల్లి

రామకృష్ణ - వరంగల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్	అలంకార్ - సూర్యాపేట
కిన్నెరసాని - ఖమ్మం	మహేశ్వరి - మహబూబ్‌నగర్	కృష్ణప్రియ - కోదాడ

మరియు మీ అభిమాన థియేటర్లలో | **N CINEMAS 9121466509**



వెంకటాద్రి 70 ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..

1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష


Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 1

1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----
ఎ) కెరొటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. ధర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : **ఎ**
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం ధర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: **సి**
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. రైతు : నాగలి :: సైనికుడు: ---------
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: **డి**
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. బలం: వాట్ :: విద్యుత్ : --------
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: **సి**
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. ముఖేష్: హాకీ :: చెస్ : -------
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: **ఎ**
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: --------
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: **బి**
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. ఇండియా : రూపాయి :: జపాన్ : -------
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: **సి**
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: **డి**
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------
ఎ) గధాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: **ఎ**
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. హాంకాంగ్: చైనా:: వాటికన్: --------
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్‌లాండ్ డి) రోమ్
సమాధానం: **డి**
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: **ఎ**
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. వినడం: చెముడు:: మాట్లాడడం: --------
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: **డి**
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: **బి**
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: **డి**
వివరణ: మెను అనేది ఐటెమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. ఓనం: కేరళ:: బిహు: ------
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అసోం డి) ఒడిశా
సమాధానం: **సి**
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అసోం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: **ఎ**
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. శిల్పం: రూపం:: పాట ------
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్‌ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్‌ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్ఏ - టిఐఎఫ్ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటొమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి. చెన్నై, మధురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

'ద లైఫ్ డివైన్' గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం
2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్
3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం
4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ
6. 'న్యూ ఇండియా' పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్
7. 'ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ
8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్
9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899
10. బెనారస్‌లో 'కేంద్రీయ హిందూ కళాశాల'ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
11. 'భగవద్గీత'ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్
12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్
13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్
14. 'ద లైఫ్ డివైన్' అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్
15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్
16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ
17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా
18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా
19. 'న్యూ ఇండియా' డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916
20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్
21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914
22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి
23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్


కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ


బాలగంగాధర్ తిలక్


అనిబిసెంట్

24. 'బాయ్ స్కౌట్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్
25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా
26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో 'థియోసాపికల్ కళాశాల'ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి
28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్
29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్
30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ
31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్
32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్ట్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా
33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి
34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్
35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి
36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ
37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా
38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా
39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్
40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918
41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ
42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు
43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42
44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్
45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917
46. 'వందేమాతరం' అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్
47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్
48. 'సావిత్రి' అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్
49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

		15) డి	24) బి	33) డి	42) సి
		16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
1) బి	8) ఎ	17) బి	26) సి	35) డి	44) బి
2) ఎ	9) బి	18) సి	27) డి	36) డి	45) సి
3) సి	10) సి	19) డి	28) ఎ	37) సి	46) బి
4) బి	11) డి	20) బి	29) బి	38) బి	47) సి
5) ఎ	12) బి	21) సి	30) డి	39) ఎ	48) డి
6) డి	13) ఎ	22) ఎ	31) సి	40) బి	49) బి
7) సి	14) ఎ	23) డి	32) బి	41) డి	

ఉద్యోగాలు

నీతి ఆయోగ్


నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ ఖాళీలు: 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

20
కరీంనగర్
బుధవారం ○ 2-8-2017

సంచార జాతుల అభివృద్ధికి ప్రాధాన్యం

● రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

హుజూరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంచార జాతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తామని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం హుజూరాబాద్ పట్టణ పరిధిలోని సాయిగార్డెన్‌లో గంగిరెద్దుల కులస్థుల జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ఈటల మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత సంచార జాతుల వారు ఎక్కడ ఉన్నారో గుర్తించి వారి బతుకులు బాగు పడాలని ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. చదువులో వెనుకబడ్డ గంగిరెద్దుల కులస్థుల పిల్లలకు నాణ్యమైన విద్యనందించేందుకు ఒక పైసా ఖర్చు కాకుండా గురుకుల పాఠశాలల్లో చేర్పిస్తామన్నారు. ఇందు కోసం ఒక్కో విద్యార్థి పేరున లక్ష5వేల రూపాయలను ఖర్చు చేస్తున్నామన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో గంగిరెద్దుల కుల సంఘం భవానానికి అయ్యే ఖర్చును అందిస్తామన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఉన్న పేద కుటుంబాల వివరాలను అందిస్తే డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇస్తామని ఆయన తెలిపారు. సెప్టెంబర్‌లో గంగిరెద్దుల కులస్థులకు బతకడానికి రూ. లక్ష సబ్సిడీపై కిరాణం షాపులు, దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు రుణా లు ఇస్తామన్నారు. గంగిరెద్దుల కులస్థులను బీసీ-ఏ నుంచి ఎస్సీలో చేర్చే విషయమై సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో గంగిరెద్దుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు గుణకనాల సీతన్న, గౌరవ అధ్యక్షుడు జన్నాబోయిన వెంకన్న, రాష్ట్ర అధ్యక్షుడు జిడ్డి కనుకయ్య, జిల్లా అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి కొంరయ్య, నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, వివిధ మండలాల నుంచి వచ్చిన గంగిరెద్దుల కులస్థులు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


గంగిరెద్దుల ఆటలను తిలకిస్తున్న మంత్రి ఈటల రాజేందర్

బీసీ బాలికల శాశ్వత వసతి గృహం

నిర్మాణానికి కృషి

● జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్


విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్



ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: నగరంలోని వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల శాశ్వత వసతిగృహం నిర్మాణానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం సా యంత్రం విద్యానగర్‌లోని వెనుకబడిన తరగతుల బాలికల కళాశాల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ వసతిగృహంలో ఉంటు న్న బాలికల్లో ఎంత మంది విద్యార్థినులు ఇంజనీరింగ్ చదువుతున్నారో, ఎంత మంది ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో, ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. అందులో ఎక్కువ మంది మహిళా కళాశాలో, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో చదువుతున్నారని తెలిపారు. హాస్టల్‌లో రక్షణ చర్యల గురించి వాకబు చేయగా 10 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారని, వార్డెన్లు నిరంతరం పర్యవేక్షిస్తారని ఎలాంటి సమస్య లేదని తెలిపారు. వసతిగృహంలో సౌకర్యాల గురించి వాకబు చేయగా విద్యార్థినులు ముక్తకంఠంతో ప్రైవేట్ బిల్డింగ్‌లో సరైన వసతి లేదని పక్కా భవనం నిర్మించాలని కోరారు. తప్పకుండా శాశ్వత భవనం నిర్మాణానికి తనవంతు ప్రయత్నం చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ వసతిగృహం ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సరోజన, వార్డెన్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక దందా కోసమే దళితులపై దాడులు

● మీరాకుమార్ పర్యటనను పోలీసులు అడ్డుకున్నారు ● డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం

కరీంనగర్ అర్బన్ : సిరిసిల్ల ప్రాంతంలో అక్రమ ఇసుక దందా యదేచ్ఛగా కొనసాగేందుకే అడ్డు చెబుతున్న దళితులపై పోలీసుల చేత దాడులు చేయిస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం ఆరోపించారు. ఆయన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిరిసిల్ల ప్రాంతంలో వేల కోట్ల ఇసుక దోపిడీ జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో పోలీసుల నిర్బంధంతో భయానక వాతావరణం సృష్టించి ఇసుక మాఫియా తన అక్రమ దందా కొనసాగిస్తుందని అన్నారు. ఇసుక లారీలు ఢీకొని సిరిసిల్ల ప్రాంతంలో 8 మంది వరకు మృతిచెందగా పలు సందర్భాల్లో అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోనందునే నేరెళ్ల ఘటనపై ఆగ్రహం చెందిన గ్రామస్తులు లారీలను దగ్ధం చేశారని అన్నారు. ఇందులో కక్షపూరితంగా ఒక మాజీ సర్పంచ్‌తో సహ ఎనిమిది మందిని పోలీసులు చిత్రహింసలకు గురిచేసి క్రిమినల్ కేసులు నమోదు చేశారన్నారు. ఇంత టి దాష్టీకం జరిగినా మంత్రి స్పందించడం లేదన్నారు.



ఘటన తీవ్రతను తెలుసుకొని ఒక రాజకీయ పార్టీగా తమ బాధ్యతగా జాతీ య నాయకురాలు, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ బాధితులను, బాధిత కుటుంబాలను పరామర్శించడానికి రాగా పోలీసులు అడుగడుగునా నిర్బంధాన్ని అమలు చేశారని అన్నారు. నేరెళ్ల ఘటనపై కేసీఆర్ ఎందుకు విచారణ జరిపించడం లేదని అన్నారు. అణచివేతతోనే ప్రజా ఉద్యమాలు వస్తాయని అన్నారు.

అవుట్ సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణ అమలుకు మద్దతుగా నిరసన


నిరసన తెలుపుతున్న విద్యుత్ కార్మిక సంఘం నాయకులు

కరీంనగర్ టౌన్: తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కం పరిధిలో ఎన్నో సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న విద్యుత్ కార్మికుల ఉద్యోగ క్రమబద్ధీకరణ విషయం లో సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం పట్ల విద్యుత్ కార్మిక సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాగా క్రమబద్ధీకరణ ప్రక్రియను కొందరు ఓర్వలేక హైకోర్టును ఆశ్రయించి పీఐ ఎల్‌ను దాఖలు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం సర్కిల్, డివిజన్ ఆఫీసుల ముందు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అవుట్‌సోర్సింగ్ పద్దతిలో పని చేస్తున్న 4,333 మంది కార్మికులను టీఎస్, ఎస్‌పీడీసీఎల్ పరిధిలో 9,459 కార్మికులను, టీఎస్ ట్రాన్స్‌కో పరిధిలో 4,197 మంది కార్మికులను, టీఎస్ జెన్‌కో పరిధిలో 2,914 కార్మికులను క్రమబద్దీకరించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ పట్ల కొందరు ప్రభుత్వ ప్రతిష్టను భంగం కలిగేలా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇలా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సీఎం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఆయనతో పాటు సహకరించిన సంఘ గౌరవ అధ్యక్షురాలు, ఎంపీ కవితకు, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డికి ట్రాన్స్‌కో, జెన్‌కో చైర్మన్, ఎండి ప్రభాకర్‌రావుకు ఎన్‌పీడీసీఎల్ సీఎండి గోపాల్‌రావుకు, ఎస్‌పీడీసీఎల్ సీఎండీలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రాంతీయ సెక్రటరీ ఎస్ మునీందర్‌తో పాటు కార్మికులు పాల్గొన్నారు.